## వంకా వారి గూడెం రహదారికి గండి

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, సెప్టెంబరు 5:**వంక వారి గూడెం వెళ్లే రహదారికి వరదలు కారణంగా గండి పడింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి గాను గురువారం ఉదయానికల్లా గండి పడింది. ఆ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆదివారం పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు వంకవారి గూడెం రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినారు. మరల ఈ రహదారికి గండిపడటంతో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఇక్కడ వరదలు వచ్చినప్పుడు తట్టుకునేలా శాశ్వతంగా కల్వర్టును నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.



పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు

# గజగజలాడిస్తున్న గోదావరి





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాజమండ్రి, సెప్టెంబర్ 5** :కృష్ణానది, బుడమేరు వాగు ఉగ్రరూపంతో విజయవాడ మహానగరం గజగజ వణికింది. మునుపెన్నడూ లేనంత వరద ఉగ్రరూపం దాల్చి బెజవాడ నగరాన్ని ముంచెత్తింది. ఎక్కడ చూసినా వరదనీరు పోటెత్తి జనజీవన స్రవంతి అడుగు బయటపెట్టలేని దీనస్థితిలోకి నెట్టింది. 20 మంది ప్రాణాలు బలిగొన్న ఈ వరద బీభత్సం ఇప్పుడిప్పుడే శాంతిస్తోంది. అయితే ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఓ పక్క ఎగువ నుంచి వెల్లువలా వస్తోన్న వరద ఉధృతి మరోపక్క భారీ స్థాయిలో వరద నీరు గోదావరికి చేరుతోంది. దీంతో గోదావరిలో భారీ స్థాయిలో వరద ఉధృతి పెరుగుతోండగా భద్రాచలం వద్ద బుధవారం రాత్రి నాటికి 41 అడుగుల స్థాయికి నీటిమట్టం చేరింది. ఇది ఆందోళన కలిగించే అంశం కాగా రాగాల 24 గంటల్లో ఈ వరద ఉధృతి మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో అటు తెలంగాణాలోని భద్రాచలం, ఇటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే భద్రాచలం వద్ద వరద ఉధృతి పెరుగుతుండగా ప్రస్తుతం 41 అడుగుల స్థాయికి వరద ప్రవాహం పెరిగి నిలకడగా ఉంది. ఇది పెరిగే అవకాశం ఉండగా ఈ వరద ప్రవాహం అఖండ గోదావరికి చేరుతోంది. ఈ క్రమంలోనే ధవళేశ్వరం వద్ద వరద ఒరవడి పెరుగుతోంది. ఇదిలా ఉంటే ఏజెన్సీ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగుతున్నాయి. ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది లేకపోయినా రాబోయే మూడు రోజుల్లో మొన్నటి తరహా భారీ వర్షాలు కురిస్తే మళ్లీ వాగులు పొంగి గోదావరికి వరదలు పోటెత్తే అవకాశాలున్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురిశాయి. మంగళవారం నుంచి కాస్త తెరుపు ఇచ్చింది వాతావరణం. అయితే కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైన పరిస్థితి తలెత్తింది. మొన్నటి వరకు వరద ముంపుకు గురై ఇబ్బందులు పడ్డ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలులో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వర్షంనీరుతో ముంపుకు గురై ఇబ్బందులు తప్పలేదు.. ఇక తూర్పుగోదావరి జిల్లా పరిధిలో రాజమహేంద్రవరంలో భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.. కాకినాడ జిల్లాలోనూ కూడా భారీ వర్షాలకు చాలా కాలనీలు జలమయమయ్యాయి.. గోదావరికి క్రమక్రమంగా వరద ఉధృతి పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.. ఉభయగోదావరి జిల్లాల్లోని జిల్లా కలెక్టర్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేస్తూ అత్యవసర సమావేశాలు నిర్వహించారు. భారీ వర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి గనుక గోదావరికి వరద పోటెత్తితే ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గతేడాది గోదావరికి మూడు సార్లు వరదలు పోటెత్తగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి ఈ ఏడాది కూడా వరదలు ఎక్కువసార్లు వచ్చే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.



## భారతీయ సంస్కృతిలో గురువులదే అత్యున్నత స్థానం

**-విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించాలి**

**-గురుపూజోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి,**

**-ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5** :రాజమహేంద్రవరం భారతీయ సంస్కృతిలో గురువులదే అత్యున్నత స్థానమని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా విద్యా శాఖ అద్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ వేడుకలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్తమ భావాలను పెంపొందిస్తున్న గురువులను గౌరవించుకునే సంస్కృతి మన దేశం లోనే ఉందన్నారు. సమాజంలో గురువులది ఉన్నత స్థానమన్నారు. ఈ సందర్బంగా ఉత్తమ ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందని, జిల్లా కలెక్టర్ కూతురైనా ఉపాధ్యాయులు చెప్పిందే పిల్లలు వింటారన్నారు. వ్యక్తి వ్యక్తిత్వాన్ని రూపొందించేవాడే ఉపాధ్యాయుడు అన్నారు. పిల్లల భవిష్యత్ ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమేనని, ఈ మద్య విద్యార్థుల్లో క్రమశిక్షణ తగ్గిందని, విద్య తో పాటు పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించమని పిలుపునిచ్చారు. అడిషనల్ ఎస్పి సుబ్బరాజు మాట్లాడుతూ టీచర్ ఈ మూడు అక్షరాల పేర్లు ఎప్పటికీ మరచిపోలేమని, అప్పట్లో ఉపాధ్యాయుల మెప్పు పొందాలని, వారి మోములో చిరునవ్వు చూడాలనే తపనతో పోటీపడి చదివేవాళ్ళమని తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్. సుభాషిణి మాట్లాడుతూ తాను కూడా ఉపాధ్యాయినిగా పనిచేసి 2007లో గ్రూపు1 అధికారిగా జిల్లాలో పని చేయడం జరిగిందని, ఈ హెరీదాలో ఉన్నా తాను చదువుకున్న ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులే ఇంకా గుర్తుంటారని, అదే ఉపాధ్యాయుని గొప్పదనం అని అన్నారు.

-4లో

## పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి ఎదురుగాలి




**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ ఏలూరు, సెప్టెంబర్ 5:**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి ఎదురుగాలి వీస్తోంది. ఇప్పటికే ఏలూరు కార్పొరేషన్‌ను కోల్పోయిన వైసీపీ.. ఇప్పుడు జడ్పీ పీఠాన్ని చేజార్చుకునేలా కనిపిస్తోందంటున్నారు. కొద్ది రోజుల క్రితం జరిగిన జడ్పీ సమావేశంలో వైసీపీ జడ్పీటీసీల తీరును గమనిస్తే? మెజార్టీ సభ్యులు కూటమిలో చేరేందుకు సిద్ధమనే సంకేతాలు పంపినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. జడ్పీ చైర్ పర్సన్ గంట పద్మశ్రీతో సహా దాదాపు 20 మంది జడ్పీటీసీలు నేడోరేపో? కూటమితో జట్టు కట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జిల్లాలో వైసీపీ వ్యవహారాలను పట్టించుకునే వారు లేకపోవడం, తమ పదవీకాలం ఇంకా రెండేళ్లు ఉండటం వల్ల ప్రభుత్వ సహకారం కోరుతున్న జడ్పీ చైర్‌పర్సన్ టీడీపీలో చేరాలని ఆ పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి నిమ్మల రామానాయుడు సైతం జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీని పార్టీలో చేర్చుకునేందుకు ఆసక్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జిల్లాలో మొత్తం 15 స్థానాలను కూటమి పార్టీలు కొల్లగొట్టాయి. అయినప్పటికీ జిల్లా పరిషత్ కూడా తమ చేతిలో ఉండాలని భావిస్తున్నారు కూటమి నేతలు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు జరగాలంటే స్థానిక సంస్థల్లో బలం ముఖ్యమని భావిస్తున్నారు. ఈ కారణంతోనే ఏలూరు కార్పొరేషన్‌ను టీడీపీ తన ఖాతాలో వేసుకుంది. ఇక జడ్పీని గుప్పిట పెట్టుకోవాలని నిర్ణయించింది. చైర్‌పర్సన్ పద్మశ్రీ టీడీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకోగా, 20 మంది జడ్పీటీసీల్లో కొందరు జనసేన, మరికొందరు టీడీపీ అంటున్నారంటున్నారు. స్థానికంగా వారి రాజకీయ అవసరాలు, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 48 జడ్పీటీసీ స్థానాలు ఉండగా, ప్రస్తుతం వైసీపీకి 46 మంది సభ్యుల బలం ఉంది. టీడీపీ, జనసేనకు చెరో సభ్యుడు ఉన్నారు. ఇక జడ్పీ చైర్ పర్సన్‌తోపాటు 20 మంది కూటమిలో చేరితే జడ్పీ కూటమి పరమైనట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా జడ్పీలో ఓటు హక్కు ఉన్నందు వల్ల 20 మంది జడ్పీటీసీలు పార్టీ మారితే? ఎమ్మెల్యేల బలంతో సునాయాశంగా జడ్పీ పీఠాన్ని చేజిక్కుంచుకోవచ్చని లెక్క వేస్తున్నారు. ఐతే జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ చేరికను టీడీపీలోని ఓ ప్రముఖ ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ ఎమ్మెల్యే అభ్యంతరం వల్లే చేరిక ఆలస్యమైందని? లేని పక్షంలో ఇప్పటికే జడ్పీలో పసుపు జెండా ఎగిరేదని అంటున్నారు.జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ భర్తకు టీడీపీ ఎమ్మెల్యేకు మధ్య ఎన్నికల సమయంలో తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే సదరు ఎమ్మెల్యే? జడ్పీ చైర్ పర్సన్ చేరికను వ్యతిరేకిస్తున్నట్లు చెబుతున్నారు. ఐతే మంత్రి నిమ్మల రామానాయుడు మాత్రం జడ్పీపై టీడీపీ జెండా ఎగరేయాలనే పట్టుదలతో ఎవరు వచ్చినా కాదనకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయమై మంత్రి నిమ్మల? సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో చర్చించినట్లు ప్రచారం జరుగుతోంది.జడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు జడ్పీటీసీలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతున్నా, వైసీపీలో మాత్రం ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లా రెండుగా విభజన కావడంతో ఇద్దరు నేతలు రెండు పార్టీల అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఉమ్మడి జిల్లాలో కొన్ని మండలాలు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లాయి. దీంతో జడ్పీటీసీలతో మాట్లాడే బాధ్యత ఎవరు తీసుకోవాలనేది వైసీపీ తేల్చుకోలేకపోతోంది. ఏలూరు జిల్లా అధ్యక్షుడుగా పనిచేసిన మాజీ మంత్రి ఆళ్ల రాజీనామాతో కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు ఏలూరు బాధ్యతలు అప్పగించారు.కైకలూరు ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ గతంలో కృష్ణా జిల్లాలో ఉండేది. దీంతో దూలం నాగేశ్వరరావుకు ఉమ్మడి జిల్లా వ్యవహారాలపై పట్టు లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో చొరవ తీసుకోవాల్సిన మాజీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, శ్రీరంగనాథ రాజు వంటి వారు మాకెందుకులే అన్నట్లు మౌనాన్ని ఆశ్రయించారు. ఈ కారణంగా తమను పార్టీలో ఎవరూ పట్టించుకోవడం లేదనే అసంతృప్తి క్యాడర్‌లో పెరిగిపోతోంది. అందుకే వారి ఆలోచనలన్నీ కూటమి వైపు ఉసిగొల్పుతున్నట్లు చెబుతున్నారు.



## సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులు

**కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5** :సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో గురువారం కాకినాడ జేఎన్టీయూ అల్యూమినియం ఆడిటోరియంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులును ఘనంగా సత్కరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరుచుకుని ఆయన విగ్రహానికి ఎంపీ, జిల్లా కలెక్టర్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సభను ఉద్దేశించి కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...కొవ్వొత్తులా ఉపాధ్యాయులు తమ జీవితం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా గొప్ప నాయకుడిగా ఈ సమాజంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందిస్తున్నారని ఎంపీ తెలిపారు. సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఉపాధ్యాయులు తమ బోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తరాలు మారుతున్న కొద్దీ పాఠశాల విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. పిల్లల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరింత సున్నితంగా విద్యాబోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.సమాజంలో ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉందన్నారు.తన తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులేననీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన బాల్య దినాలు, పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్ని చెడు అలవాట్లు బారిన పడనీయకుండా, ఉత్తమ మార్గాల వైపు

-4లో

# పచ్చని పశ్చిమగోదావరి జిల్లా దాతలకు పుట్టినిల్లు

- 5 వేల కుటుంబాలకు సరిపడా సామాగ్రి.. 14 వాహనాలు పంపిన నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -5:**పచ్చని పశ్చిమగోదావరి జిల్లా దాతలకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. నరసాపురం తెలగా కళ్యాణ మండపం నుండి విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే నర్సాపురం నియోజవర్గం తరుపున ఏర్పాటు చేసిన బియ్యం, నిత్యవసర సరుకులు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు, పాల ప్యాకెట్స్, తదితర సామాగ్రి గల అయిదు వేల కుటుంబాలకు 14 వాహనాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సంయుక్తంగా జెండా ఊపి వాహనాలను విజయవాడకు పంపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ వాసులకు శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆపన్నహస్తం అందిస్తున్న సేవలు అభినందనీయం మన్నారు. పదిహేను టన్నుల బియ్యం, మూడు టన్నులు నిత్యవసర సరుకులు, మూడు టన్నులు పండ్లు కూరగాయలు, 25 వేల మినరల్ (ఒక లీటరు) వాటర్ బాటిల్స్, ఐదు లీటర్ల మినరల్ వాటర్ బాటిల్స్ 500, పాల ప్యాకెట్స్ ఏడు వేలు, బ్రెడ్లు అరువేలు, దుప్పట్లు, తదితర సామాగ్రి 14 వాహనాలలో ఐదు వేల కుటుంబాలకు ఈరోజు విజయవాడ వరద బాధితులకు పంపించడం జరిగిందన్నారు.వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ చర్యలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నుండి శాసనసభ్యుల వరకు, సచివాలయం సిబ్బంది నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు నిరంతరం విజయవాడ వరద బాధితుల సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. సాటి మనుషులుగా మనం పంపిన ఆహారం వారికి కడుపు నింపడమే కాదు వారిలో ఆత్మస్థయిర్యం మరింత పెరుగుతుందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారికి ఆపన్నహస్తం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు పశ్చిమ గోదావరి జిల్లా నుండి ప్రతిరోజు లక్షలాది ఆహార ప్యాకెట్లు, బన్లు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు, దుప్పట్లు, తదితర ఇతర సామాగ్రిని పంపించుట జరుగుతుందన్నారు. నిల్వ ఉండే ఆహార పదార్థాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, బాధితులను ఆదుకోవడంలో ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. విజయవాడలో పరిస్థితి యధాస్థితికి వచ్చేంత వరకు వరద బాధితులకు సహాయ సహకారాలు జరుగుతూనే ఉంటాయని దాతలు మరింత ముందుకు రావాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు. శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈరోజు నరసాపురం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తరుపున 14 వాహనాలలో బియ్యం, నిత్యవసర సరుకులు పండ్లు కూరగాయలు, బన్నులు పాల ప్యాకెట్స్ ,వాటర్ బాటిల్స్, దుప్పట్లు, తదితర సామాగ్రిని తీసుకొని విజయవాడ వరద బాధితులకు అయిదు వేల కుటుంబాలకు అందజేయుటకు స్వయంగా వాహనాలను తీసుకు వెళ్ళుతున్నామన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరిక మేరకు విజయవాడ వరద బాధితులకు నరసాపురం నియోజకవర్గం కూటమి తరపున తమ వంతు వరద బాధితుల కోసం పంపే కార్యక్రమములో మాకు వెన్నుదన్నుగా ఉండి, మమ్మల్ని ప్రోత్సహించి స్వయంగా జిల్లా కలెక్టరు పాల్గొనడం మాకు ఎంతో స్ఫూర్తిని, సంతోషం కలిగిందని నియోజకవర్గం తరపున బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టరుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరు కోట్ల రూపాయలు విరాళంగా అందజేశారన్నారు. వరద బాధితుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టరు కార్యాలయంలోనే మాకాం వేసి, సహాయక చర్యలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారని, బాధితులు కొండంత ధైర్యంతో ఉన్నారన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితిలో సాయం అందించుటలో పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గం ముందుంటుందని శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, తహశీల్దారు తలారి శ్రీ రాజరాజేశ్వరి,డిప్యూటీ తహశీల్దారు బి.సీతా రత్నం, నరసాపురం ఇంచార్జి పొత్తూరి రామరాజు, బిజెపి ఇంచార్జి మేకల సతీష్, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, నిప్పులేటి తారకరామారావు, పోలిశెట్టి సాంబ, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమామహేశ్వర రావు, పొన్నాల నాగబాబు, బడుగు ఏసుబాబు, బందెల రవీంద్ర,కొల్లు పెద్దిరాజు, జనసేన,టిడిపి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి విరాళం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 ::**విజయవాడకు పోటెత్తిన వరదల నేపథ్యంలో బాధితులకు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తమ వంతు విరాళం అందజేశారు. సంబంధిత రూ.5,00,000 లక్షల చెక్కును తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ వారికి విజయవాడ కలెక్టరేట్లో అమలాపురం ఎంపీ హరీష్ తదితరులతో కలిసి అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొలుచోట్ల వరదల కారణంగా ప్రజలందరూ ఇబ్బందులు గురుపడుతున్నారని ప్రతి ఒక్కరు సహృదయంతో వరద బాధితులను ఆదుకునేందుకు సిద్ధం కావాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి...

గురువులకు సన్మాన సభలో నల్లమిల్లి....



**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 5** విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసి వారు ఏ రంగంలో ఇష్టత చూపిస్తున్నారో ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిఅన్నారు. అనపర్తి మండలం పాలమూరు గ్రామంలో డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గురుపూజోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక విద్యార్థి ఉన్నత స్థానానికి చేరాలన్న, ఒక పాఠశాల అద్భుతంగా నిర్వహణ జరుగుతుందన్న దానికి ప్రధానమైన కారకులు ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా బోధించినప్పుడు, ఒక ఆప్యాయత అనురాగంతో కూడి వారిని లాలిస్తూ, విద్య బోధించినప్పుడు ఆ విద్యార్థి ఉన్నత స్థానానికి చేరతాడని తెలిపారు. పూర్వక కాలం గురుకుల పాఠశాలలో విద్యార్థి ఏ విద్యకు సముచితంగా ఉంటాడు అది గుర్తించి అతనిలోని సృజనాత్మకతను వెలికి తీసేవారు అన్నారు. నేడు విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉన్న సంబంధ బాంధవ్యాలు చెడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కార్పొరేటు విద్యవైపు తల్లిదండ్రులు మొగ్గు చూపడంతో ప్రభుత్వ పాఠశాలలు హాజరు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల శ్రద్ధ తీసుకుని ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మా తండ్రి మాజీ శాసనసభ్యులు దివంగత మూలారెడ్డి స్త్రీ విద్య నలవర్చుకోవాలి తద్వారా తన కుటుంబం అలాగే సమాజం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నియోజకవర్గంలో పలు పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. సమాజంలో మార్పు వస్తే తప్ప ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ ఆసుపత్రిలు మునగడ సాగించ లేవని అన్నారు. అనంతరం మండలంలో ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన పలువురిని సత్కరించారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులు







**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్5ః**మండల పరిధిలోని నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై గురువారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు పత్రలు స్వీకరించారు.అవార్డు పత్రాలు తీసుకున్నవారిలో వై శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెనుమల్ల పాఠశాల, పంపన కృష్ణమూర్తి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాజులూరు. సిహెచ్ నారాయణ మూర్తి భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు, ఎం శ్యాంసన్ పిఎస్ హెచ్ఎం కుయ్యేరు,వీరంతా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జ్ఞాపికలను అందుకోవడంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక నాయకులు,ఎస్టియు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులకు అందుబాటులో తిరుమల వెంకన్న లడ్డూలు

ఎమ్మెల్యే శిరీష దేవి



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూలను రంపచోడవరం మండలం ఐ పోలవరం సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి అన్నారు .గురువారం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద లడ్డు ప్రసాద విక్రయాలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతిలో గురువులదే అత్యున్నత స్థానం




- 3 పేజి తరువాయి

ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్యకే ఇస్తుందని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు మెరుగుపడేలా కృషిచేయాలన్నారు.

ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులు అని జిల్లా విద్యా శాఖ అధికారి కె. వాసుదేవరావు అన్నారు. ఎవరు ఎంత ఎదిగినా తాను ఆస్థితికి చేరిన గురువునే తలుచుకుంటారని, కనుక సమాజంలో గురువు స్థితి అత్యున్నత మైనదన్నారు. సమాజంలో వ్యక్తులను ప్రభావితం చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నన్నారు. అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 71 మందికి వివిధ కేటగరీలలో అవార్డులు అందచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఎడిలు వి.వెంకట్రాజు, ఎ.ఛాయా దేవి, డివైఈవో నారాయణ, అర్బన్ రేంజ్ డిఐ బి. దిలీప్ కుమార్, రూరల్ ఎంఈవో తులసిదాస్, సమగ్ర శిక్షా ఎఎంవో . గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవటం అంగన్వాడీ కేంద్రానికి ఫర్నీచర్ అందజేత




**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్5ః** మండల పరిధిలోని ఆర్యవటం అంగన్వాడీ కేంద్రానికి వివిధ వస్తువులు,పర్నీచర్ అందజేసేందుకు గురువారం చందాల ఆదినారాయణ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కోట పద్మావతి,కోట తాతబ్బాయి,పెంకే అప్పారావు, పెంకే ప్రసాద్ తదితరులు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకొచ్చారు. గురువారం అంగన్వాడీ టీచర్‌కె.నాగమణి ఆధ్వర్యంలో దాతలు వివిద రకాల వస్తువులు, పర్నీచర్‌ను అందజేయడం జరిగిందని చందాల ఆదినారాయణ మీడియాకు తెలిపారు.మన గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మనమే బలపర్చుకోవాలని ఆయన సూచించారు.ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని ఆయన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు,అంగన్వాడీ ఆయా పిల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులు

- 3 పేజి తరువాయి

పయనించేలా తమ వ్యక్తిగత జీవితం, బోధనల ద్వారా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లాలో 70 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో గౌరవం, మంచి గుర్తింపు వస్తుందన్నారు. తమ దగ్గర ఉన్న జ్ఞానాన్ని పదిమంది విద్యార్థులకు పంచుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులందరికి ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం అధ్యాపకులను శక్తివంతం చేయడం అనే ముఖ్య ఉద్దేశంతో 2024 ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి ఏ.విజయ శాంతి, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, జేఎన్టీయూ అధ్యాపకులు, డీవైఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ యూనియన్ల, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ అధైర్య పడవద్దు ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది






**-కార్మికశాఖ మంత్రి సుభాష్**

**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్5ః**వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటిస్తూ వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు అందజేస్తూ వారందరికీ మనోధైర్యం కల్పిస్తున్నారు.గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి వాసంశెట్టి పలు నిత్యవసర సరుకులు, మందులు అందిస్తూ ,బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని నింపుతున్నారు.మీకు అండగా మేమంతా ఉన్నాం ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి స్పష్టం చేశారు.విజయవాడలోని చిట్టి నగర్, 44,47,64 డివిజన్లో ఆయన పర్యటించారు.ఫుడ్ ప్యాకెట్స్,వాటర్ సరఫరా అందుతున్నాయా అంటూ వరద బాధితులను మంత్రి సుభాష్ స్వయంగా అడిగితెలుసుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కంటిమీద కునుకు లేకుండా మీకోసం పనిచేయడం జరుగుతుందన్నారు .ఆయనతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు శ్రమిస్తున్నారని మంత్రి సుభాష్ గుర్తుచేశారు. విజయవాడ పూర్వస్థితికి చేరుకునే వరకు మేమంతా బాధితులకు తోడుగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు.సీఎం పిలుపు మేరకు మంత్రి వాసంశెట్టి ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.మంత్రి సుభాష్‌తోపాటు కూటమినాయకులు గంధం పల్లంరాజు ఉన్నారు.ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలంటూ మంత్రి అధికారులను ఆదేశించారు.అలాగే మంత్రితోపాటు రామచంద్రపురం నియోజకవర్గం నుంచి బయలుదేరిన మంత్రి అనుచరులు, ఆయన అభిమానులు వరద బాధితులకు నిత్యవసర సరుకులు, వాటర్ బాటిల్స్,ఫుడ్ ప్యాకెట్స్ అందించే పనిలో నిమగ్నమయ్యారని గంధం మీడియాకు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం తొలగించడం అమానుషం

- కూటమి ప్రభుత్వం హౌస్ అరెస్టుల పర్వం కొనసాగిస్తుంది
- మాజీ ఎంపీ హర్ష కుమార్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5** :ద్వారపూడి లో అంబేద్కర్ విగ్రహం తొలగించడం అమానుషమని, పథకాలు పెడచెవిన పెట్టి హౌస్ అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్వారంపూడిలో పోలీసుల సమక్షంలో దళితులు గత రాత్రి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నారని దానిని కూటమి ప్రభుత్వం స్పెషల్ ఫోర్స్ పంపించి దళితులపై లాఠీచార్జి చేసి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారని ఆ ప్రదేశంలో వంగవీటి మోహన రంగా విగ్రహం పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దళితులకు జరిగిన అన్యాయంపై తాను వెళ్లే ప్రయత్నం చేస్తున్నందున తనను హౌస్ అరెస్ట్ చేయడం దౌర్జన్యమన్నారు. దళితులెవరు నిరసన తెలుపకుండా ద్వారపూడి లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారని, మార్గ మధ్యలో కడియం, రాజానగరం, వేమగిరి, అనపర్తి, మండపేట పలుచోట్ల నుండి నిరసనకారులు ద్వారపూడి రాకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వంగవీటి మోహనరంగా అంటే మాకు అభిమానమేనని ఆ విగ్రహాన్ని పెట్టేందుకే అంబేద్కర్ విగ్రహం తొలగించడం సబబు కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు రెండు నెలలు అయిందని ఇప్పటి వరకు పెన్షన్లు, అన్నా క్యాంటీన్లు మాత్రమే వెలుగులోకి తీసుకొచ్చి మిగిలిన హామీలను తుంగలోకి తొక్కారని ఎద్దేవా చేశారు. నిరసన తెలుపుకునే హక్కు ప్రతీ మానవునికి ఉందని గతం గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు.

## సృష్టి గణపతి విగ్రహం ప్రతిష్టాపనతో ఉత్సవాలు

- కొలువుదీరనున్న 64రూపాల్లో గణపతులు
- ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ
- పుష్కర ఘాట్ లో రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు
- కమిటీ ప్రతినిధులు జక్కంపూడి విజయలక్ష్మి, చల్లా శంకరరావు వెల్లడి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబరు 5** : గత 15ఏళ్లుగా స్థానిక పుష్కర్ ఘాట్ లో రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది సృష్టి గణపతి విగ్రహం ప్రతిష్టించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు జక్కంపూడి విజయలక్ష్మి, చల్లా శంకరరావు చెప్పారు. స్వర్గీయ జక్కంపూడి రామమోహనరావు వ్యవస్థాపకులుగా ఆవిర్భవించిన రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీకి పురప్రముఖులు, వదాన్యులు పార్టీలకతీతంగా అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. పుష్కర్ ఘాట్ లో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ పెన్నులు, గాజులు, నాణాలు , లడ్డూలు ఇలా ఒక్కో ఏడాది ఒక్కో విధంగా గణపతి ప్రతిష్ఠ చేసి ఉత్సవాలు చేసి, ఉత్సవాలు ముగిసాక వాటిని ప్రసాదంగా భక్తులకు అందించామని గుర్తుచేసారు. భారీ లడ్డూ గణపతి పెట్టినపుడు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిందన్నారు. ఈ ఏడాది సృష్టి గణపతి విగ్రహాన్ని 7వ తేదీ ఉదయం 9.54నిమిషాలకు ప్రతిష్టించి ఉత్సవాలు చేస్తామన్నారు.

బ్రహ్మ వైవంతర పురాణంలో గల నాలుగు కాండలలో గణేష్ కాండ46 అధ్యాయాలలో 8వ అధ్యాయంలో సృష్టి గణపతి ఆవిర్భావం గురించి ఉందని విజయలక్ష్మి వివరించారు. కృష్ణ అంశతో సృష్టి గణపతి ఆవిర్భవించాడన్నారు. శైవ, వైష్ణవ, శాక్తేయం(శక్తి రూపమైన అమ్మవారు) ఈ మూడు అంశలతో ఉండేలా కృష్ణ రూపంతో పాటు అలాగే గణపతి సోదరుడు సుబ్రహ్మణ్య స్వామి రూపం కూడా ఉండేలా సృష్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిరోజూ పూజలతో పాటు సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. విష జ్వరాలు, ప్రకృతి వైపరీత్యాలు, వంటి వాటి నుంచి సృష్టి గణపతి ఆరాధన ద్వారా రక్షించబడాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు. ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

చల్లా శంకరరావు మాట్లాడుతూ మనం ఏ కార్యక్రమం తలపెట్టినా, ఏ పూజ చేసినా ముందుగా గణపతినే ఆరాధిస్తామని, పూజల్లో గణపతికే అగ్ర తాంబూలం ఇస్తామని గుర్తుచేశారు. అటువంటి గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే శ్రీ ధర్మశాస్తా ఆధ్యాత్మిక కేంద్రం (అయ్యప్ప ఆలయం) నుంచి ప్రతిరోజూ రెండు పూటలా ప్రసాద వితరణ చేయడానికి ఏర్పాట్లుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల కృష్ణ, అడపా అనిల్, శ్రీకన్య భాను, ఇసుకపల్లి శ్రీనివాస్, దూర్వాసుల సత్యనారాయణ ,వక్కపాటి మురళి, బర్ల సీతారత్నం, నిడిగట్ల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ రంగాల్లో 40 మంది డీలర్ల కు 'దేశీ' ధ్రువపత్రాల ప్రధానోత్సవం

- జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5** :జిల్లా పరిధిలో 8 వ బ్యాచ్ గా 40 మంది వ్యవసాయ అనుబంధ రంగాల్లో డీలర్ల గా వ్యవహరిస్తున్న వారికి "దేశి (DAESI) డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఇన్‌పుట్ డీలర్స్ అర్హత ధ్రువపత్రాల ను అందచేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలిపారు.

గురువారం స్థానిక స్టేడియం రోడ్డు లోని

గంటా గని రాజు కల్యాణ మండపంలో ' దేశీ ' 48 వారాల శిక్షణ కార్యక్రమం పూర్తి చేసిన తదుపరి ధ్రువపత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ రావు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో మెడికల్ షాపులు నిర్వహించే వారు ఏ విధంగా ఫార్మా ధ్రువపత్రం కలిగి ఉంటారో అదే విధంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో డీలర్ల కూడా తప్పనిసరిగా సంబంధిత విద్యా అర్హత కలిగి ఉండాలని లేదా మేనేజ్ (%హీూచీూ+జు%) 2003 సంవత్సరంలో ప్రవేశ పెట్టిన స్వీయ-ఆర్థిక "ఒక-సంవత్సర డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఇన్‌పుట్ డీలర్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. డీలర్లు ఎవరైతే విత్తనములు ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్నారో వారికి డిప్లొమా కోర్సుని 12 నెలలు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అనుభవజ్ఞులైన వ్యవసాయ శాఖలో పనిచేసిన అధికారులు మరియు శాస్త్రజ్ఞులతో వారానికి ఒకరోజు చొప్పున ( ఆదివారం) మొత్తం 48 వారాలు ట్రైనింగ్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆమేరకు తూర్పు గోదావరి జిల్లాలో నీ 40 మంది డీలర్లకు 8 వ బ్యాచ్ గా శిక్షణా కార్యక్రమం నిర్వహించి, ధ్రువపత్రం జారీ చేస్తున్నామన్నారు. ఇందులో అర్హత పొందుట ద్వారా ఎరువు, పురుగు మందులు లైసెన్సు ద్వారా వ్యాపారము చెయుటకు అర్హత కలుగుతుందని పేర్కొన్నారు. ఈ 12 నెలలు శిక్షణ పొందిన డీలర్లు తప్పని సారిగా, రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్త , సాంకేతిక నిర్వహణా నిపుణులుగా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ వై. జ్యోతిర్మయి , ఫెసిలిటేటర్గా డా కె వి సీతారామయ్య వ్యవరించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఆత్మ పిడి వై జ్యోతిర్మయి, సహాయ సంచాలకులు (వ్యవసాయ) శ్రీనివాస రెడ్డి, మల్లిఖార్జున రావు, జయ రామ లక్ష్మీ , ఫెసిలిటేటర్ సీత రామయ్య గారు, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.... పర్యావరణాన్ని కాపాడుదాం..

ఎమ్మెల్యే నల్లమిల్లి....



**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 5**:పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మట్టి గణపతిని పూజించి ముక్తిని పొందాలని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. స్వాతి ప్రమోటర్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం వారు తమ స్వగ్రామమైన రామవరం లో సుమారు అయిదు వేల మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మట్టి ప్రతిమను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అందచేసిన రాయవరం సాయితేజ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు,

## బుడమేరు దుస్థితికి జగన్ పాలనే కారణం




**-పకృతి వైపరీత్యానికి - ప్రమాదానికి తేడా తెలియని వ్యక్తి జగన్**

**-అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధ్వజం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :**

విజయవాడ ప్రజలు వరదల్లో చిక్కుకుని విలవిల్లాడుతుంటే 74 యేళ్ళ ముఖ్యమంత్రి రాత్రనక, పగలనక నిర్విరామంగా వరద నీటిలో తిరుగుతూ ప్రజలకు ధైర్యం చెపుతూ సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని,

రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది నాయకులు ఉద్యోగులు సినిమా ప్రముఖులు వరద బాధితులకు ఆహారం, మంచినీళ్ల ప్యాకెట్స్ పంపిస్తూ ఉంటే, దేశవ్యాప్తంగా అనేక సంస్థలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందిస్తూ ఉంటే, పలు సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై సహాయక చర్యలు చేపడుతున్నపటికి కళ్ళుకానక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం రాజమహేంద్రవరంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యానికి, ప్రమాదానికి తేడా తెలియని వ్యక్తి వైయస్ జగన్ అని ఎద్దేవా చేశారు. బుడమేరు గురించి కనీస అవగాహన లేని వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. జగన్ తన ఉనికిని చాటుకోవడం కోసం భాధితులకు స్వాంతన వచనాలు మాత్రమే పలుకుతూ పార్టీ తరపున ఏ విధమైన సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర

ముఖ్యమంత్రినీ విమర్శించడమే పనిగా వారి సోషల్ మీడియాలో రకరకాల పోస్టింగులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు బుడమేరు ఈస్థితికి రావడానికి జగన్మోహనరెడ్డి పరిపాలనే కారణమని మండి పడ్డారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో కృష్ణానది కోసం, బుడమేరు కోసం జలవనరుల శాఖ నుండి ఒక్క రూపాయి ఖర్చు చేసారా? అని ప్రశ్నించారు. పకృతి సాధించినప్పటికీ ఆ రాష్ట్ర ప్రజలు చూపించిన వైపరీత్యం నుండి జగన్ బయటకు రాలేకపోతున్నారన్నారు. దాదాపు 90 రోజులలో 17 సార్లు బెంగళూరు వెళ్ళొచ్చిన ఆయన ఇపుడు లండన్ పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ప్రయత్నించి కుదరకపోవడంతో కనీసం ఆ కూటమితో జట్టు కట్టాలని ప్రయత్నిస్తున్నాడని దానికి కూడా అక్కడ నుండి సానుకూల సంకేతాలు రాలేదన్నారు. నాడు టిడిపి ఆఫీసుపై దాడి చేసిన వారి అరెస్టులు కొనసాగుతున్నాయని వారందరూ చేసిన తప్పిదాలకు వైసిపి పార్టీ సర్వనాశనమైపోయిందన్నారు.

## రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5** : గురువారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థిని అయిన డాక్టర్ కుమారి శ్రీవత్సల శర్మ కి శాలువా కప్పి, మెమొంటో ఇచ్చి, పూల దండ వేసి ఘనంగా సత్కరించినారు.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ శ్రీవత్సల సాధించిన విజయాలలో ప్రధానమైనది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు అవ్వడం ఆ సర్టిఫికెట్ ని భారత మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని మరియు రాజమహేంద్రవరంలోని ప్రఖ్యాత గవర్నమెంట్ కాలేజీ అటానమస్ లో ఫైన్ ఆర్ట్స్ విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తూ సొంతంగా శ్రీ లలితా ఐశ్వర్యాంబిక నృత్య క్షేత్రాన్ని స్థాపించి సుమారుగా 80 మంది విద్యార్థులకు పైగా కూచిపూడి నృత్య లో శిక్షణ అందిస్తూ వారిని నృత్య పరీక్షల్లో ఉత్తీర్ణత పొందేలా చూస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ శ్రీవత్సల తన ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కోర్సులను రాజమహేంద్రి మహిళా కళాశాలలోనే చదవడం చాలా గర్వంగా ఉందని కొనియాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ గేయం కి ప్రఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడగా ఆ గేయానికి శ్రీవత్సల నృత్యాన్ని ప్రదర్శించడం చాలా గర్వకారణమని విద్యలో ఇంకా ఆగకుండా లా కూడా పూర్తిచేసింది అని చెబుతూ మూట్ కోర్ట్ కాంపిటేషన్ ఆర్గ్యుమెంట్స్ లో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది ఎం.ఏ. కూచిపూడి డ్యాన్స్, ఎం.ఏ. లిటరేచర్, శ్రీకృష్ణ తత్వ నృత్య రూపకంలో పిహెచ్ డి పొందాలని, కూచిపూడి నృత్యంలో నాట్య మయూరి, నాట్య తపస్వి, నృత్య కేలిక మొదలగు పురస్కారా లు పొందారని అన్నారు. ఇంత ఎత్తుకు ఎదిగిన శ్రీవత్సల మన రాజమహేంద్రి మహిళా కళాశాలలో చదువుకోవడం కళాశాలకు గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీవత్సల మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రాజమహేంద్రి మహిళా కళాశాలలోనే 2015-2017 సంవత్సరంలో చదివా నని, డిగ్రీ కూడా ఇదే కళాశాలలో 2017-20 మధ్యన చదివానని చెబుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకి ఎదిగిన ఒదిగి ఉండాలని నా జీవితాంతం కూడా అలా ఒదిగి ఉండి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కాంక్షతో ముందుకు వెళ్తానని అన్నారు. ఇంతటి విజయానికి పునాది వేసిన రాజమహేంద్రి మహిళ కళాశాలకు, గురువులకు రాజమహేంద్రి కళాశాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**మంచి విద్యనిభ్యసించి ఉన్నత స్థితికి చేరుకుని ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు సూచించారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25 వ సంవత్సరంలో ఎంబీఏ మొదటి సంవత్సరం తరగతులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంధి, చలంచర్ల జ్యోతి ప్రజ్వలన చేశారు. వారు మాట్లాడుతూ మేనేజ్ మెంట్ లో జాయిన్ అయిన విద్యార్థులు ఇది వరకే ఒక డిగ్రీని పూర్తి చేసి వచ్చారని, ఎలా చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయి అనేది తెలిసే ఉంటుందని చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే క్రమంలో చేసిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుని నిర్దేశిత లక్ష్యంతో చదువుకుంటే మంచి భవిష్యత్తును సాధించడం పెద్ద కష్టమేమి కాదన్నారు. కొంత మంది అయినా ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా మీరే కొంత మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. పాలకవర్గ కోశాధికారి బాల కాశయ్య, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వరరావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు, ఎంబిఎ విభాగాధిపతి నవీన్ కుమార్ ప్రసంగించారు. అనంతరం అకడమిక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభను కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమం లో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, నూతనంగా జాయిన్ అయిన విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 500 మందికి వైద్య సేవలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, తాడేపల్లిగూడెం భవన నిర్మాణ కార్మిక సంఘం సంయుక్తంగా, ఏలూరు ఆశ్ర%శీ% ఆసుపత్రి, జనతా చారిటబుల్ ట్రస్ట్ పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 500 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్,మానవత సంస్థ జిల్లా అధ్యక్షులు భాస్కరరావు ప్రారంభిం చారు. ఈ శిబిరంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ,భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, సెప్టెంబర్ 5** :గణేష్ ఉత్సవాలు ఆరంభం నుంచి ముగింపు వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు చూసుకోవాలని జీలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం జీలుగు పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఉత్సవాల సమయంలో ఎటువంటి అశ్లీల నృత్యాలు జరగకుండా చూడాల నీ సూచించారు .నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. గణేష్ ఉత్సవం కొరకు పర్మిషన్ ఏవిధంగా అప్లై చేసుకోవాలో వివరించారు .గణేష్ ఉత్సవాలు ముగింపు వరకు ఉత్సవ కమిటీ వారు పోలీస్ వారు చెప్పిన జాగ్రత్తలు పాటించి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈయనతో పాటు ఎస్సై పి నవీన్ కుమార్, హెచ్ సి రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ అలంకరణలో వస్త్రాధారణ ఎంతో ప్రాధాన్యం

- మహిళల మోడల్ దుస్తుల కోసం ట్రైలర్లకు డిమాండ్
- కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు ఎక్కువ
- మహిళల అభివృద్ధికి స్వర్ణాంధ్ర కేంద్రం తోడ్పాటు అభినందనీయం
- జీవి మాల్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ ప్రశంసలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** నవీన సమాజంలో మహిళల వస్త్రధారణలో వస్తున్న మోడల్స్ నిరంతరము మారుతూ ఉంటాయని మహిళల దుస్తులు కుట్టే పనివారకు చాలా డిమాండ్ ఉందని జీవి మాల్ వస్త్ర సముదాయం మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో జరిగిన 73వ బ్యాచ్ ముగింపు ఉత్సవంలో దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నైపుణ్యం గల కుట్టుపని వారు లేకపోవడం వల్ల మహిళలకు సంబంధించిన అన్ని మోడల్ లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. నైపుణ్యం గల పని వరకు వస్త్ర తయారీలో చాలా డిమాండ్ ఉందన్నారు. కొన్ని దుస్తులు తయారీ ఇంటి వద్ద తయారు చేసుకునే అవకాశం ఉండటం వల్ల మహిళలు కుట్టు శిక్షణ మగ్గం వర్క్ ద్వారా మంచి సంపాదన పొందవచ్చు అన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మగ్గం వర్కులు నేర్పించడం వారిని ఉన్నతలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. నైపుణ్యం గల కుట్టు పనివారికి తమ సంస్థ ద్వారా ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నానని అందుకు స్వర్ణాంధ్ర ద్వారా వీరికి పని కల్పిస్తానన్నారు అలాగే స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశానికి స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్. గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మహిళలు కష్టపడి సంపాదించిన మొత్తాలు పొదుపు చేయడం వల్లే, కుటుంబాలు ఆర్థికంగా నిలబడగడుగుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భార్యాభర్తలిద్దరూ కష్టపడి సంపాదిస్తేనే కుటుంబం గౌరవంగా బ్రతికే వీలుందని అందరూ చేతి వృతులు నేర్చు కోవాలి అని ఆయన కోరారు. గత 26 సంవత్సరాలుగా పూర్వపు ఉభయగోదావరి జిల్లాలలోని సుమారు 19000 మందికి ఉచిత కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, కంప్యూటర్లో శిక్షణ అందించామన్నారు. ఇంటిలో ఉండే మగ్గం, కుట్టు పని ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఎక్కువగా ఉందనీ

రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా సమస్త ద్వారా అనేకమంది క్రాఫ్ట్ టీచర్లుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని కొంతమంది స్వయం ఉపాధిని పొందుతున్నారని రాంబాబు తెలిపారు. శిక్షణ కాలములో ఉచితంగా మెటీరియల్ , మధ్యాహ్న భోజనంతో పాటు శిక్షణ అనంతరం ఉచితంగా సర్టిఫికెట్లు,జ్ఞాపికలు బహుకరిస్తున్నామన్నారు. ఈ బ్యాచ్ లో మగ్గం, కుట్టు మిషను లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన పావని, సునాద, పార్వతీ రత్నం, విజయలక్ష్మి, బాల, సౌజన్య, రామలక్ష్మి, లావణ్య శ్యామల, వాణి ,అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దుర్గాప్రసాద్ ను దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం టీచర్ దివ్య, కుమారి, తది తరులు పాల్గొన్నారు.

నూతన బ్యాచ్ శిక్షణ సెప్టెంబర్ ఐదు నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 11 వరకు అడ్మిషన్లు జరుగుతాయని రాంబాబు తెలిపారు. ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో స్వయంగా,లేదా ఫోన్ నంబర్ 9849847489 ద్వారా సంప్రదించాలని రాంబాబు కోరారు.

# ప్రజల కోసం సీపీఐ




**కుక్కునూరు,పెన్ పవర్,సెప్టెంబర్,5 :** నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కుక్కునూరు మండల సిపిఐ పార్టీ అధర్యంలో గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు ఆందోళన నిర్వహించారు. అనంతరం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి మాట్లాడుతూ,నూతనంగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఇటీవల ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, దీనివలన చాలామంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విపరీతంగా పెరిగిన నిత్యవసర సరుకులు,పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మళ్ళీ వరదలు వస్తున్న తరుణంలో భాదితులు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముంపుకు గురైన ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు తక్షణ సహాయం అందించాలని,ప్రతి కుటుంబానికి బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు. కాగా గోదావరి ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అయతా.సురేష్, కురాకుల.బాబూరావు,గిరిజన సంఘం నాయకులు వర్షా.పాపారావు,మడకం. ఉంగా,వేకువ.సోమరాజు, కల్లూరి.సోమ,పూసెం. రాములు,సోయం,హరికృష్ణ, మడకం.జోగి పాల్గొన్నారు.

# గురువులు భవిష్యత్తు నిర్దేశకులు

**డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు**



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** గురువులు భవిష్యత్తు నిర్దేశకులని భావిభారత పౌరులకు మార్గదర్శకులని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక అలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప మండలం నడకుదురు హైస్కూల్ నందు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకెశివ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ 106 గవర్నర్ ఆలైవనం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగాను అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిథి గాను విచ్చేశారు. మొదటిగా శ్రీ సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి కి నివాళులు అర్పించడం జరిగింది డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తల్లిదండ్రులు మనల్ని పెంచి పోషిస్తే గురువులు మనల్ని విద్యావంతులుగా చేసి మంచి నడవడిక నేర్పించి దిశా నిర్దేశం చేసి మనల్ని మంచి బాటలో తీర్చిదిద్దే వారే ఉపాధ్యాయులు అని అన్నారు గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఎప్పుడూ ఉపాధ్యాయులని గౌరవించాలని వారి నుంచి సంస్కృతి సంప్రదాయాలు అన్ని నేర్చుకుని మనం భవిష్యత్ తరాలకి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కె మురళి బాబు కరీముద్దీన్ డివిఎస్ లక్ష్మి కుమారి రాజసింహ వర్మ,పుష్పలత కే.దుర్గారావు ఘనంగా సత్కరించడం జరిగింది కార్యక్రమంలో అలై పెంకె గోవిందరాజులు,పింకీ శివ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ పద్మారామ్ కార్యదర్శి వీరభద్రరావు.స్వాతి అహల్య సత్యవేణి రాజగోపాలరావు లక్ష్మణ్ స్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే

- డాక్టర్ బియివియల్ నాయుడు



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** స్థానిక డాక్టర్ బి యి వి యల్ నాయుడుసాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే .కరుణ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి యి వి యల్ నాయుడు స్పందిస్తూ విద్యార్థి దశ కీలకమైనదని,ఈ దశలో విద్యార్థి జీవితాన్ని మార్చుకునే విధానంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత దేశపు రెండవ రాష్ట్రపతి ఉన్నత విద్యాసంస్థలను ప్రవేశపెట్టాలని లక్ష్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అధ్యక్షత వహించి ఎన్నో సంస్కరణలు చేపట్టారు. అటువంటి మహానీయుడు పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ కే .కరుణ స్పందిస్తూ ఉపాధ్యాయుడు ఒక నిరంతర విద్యార్థి అని తన జ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తూ విద్యార్థి జీవితానికి బంగారు బాటలు వేసే ఒక మార్గదర్శకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో వేడుకలు నిర్వహించి అందరికీ బాధ్యత ఉండాలని తెలుపుతున్న కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేఖ దేవి,కే. నవ్య ఫిజికల్ డైరెక్టర్ ఎం. సత్యవతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జలకాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలి-డి.ఎఫ్.ఓ. భరణి



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా జలకాలుష్యం నివారణకు మట్టితో చేసిన గణపతిని పూజించాలని పెద్దఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయం అని డి.ఎఫ్.ఓ భరణి పేర్కొన్నారు.

కాకినాడలో ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలో పెద్ద ఎత్తున మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో బాగంగా పి.ఆర్. ఓకేషన్ జూనియర్ కాలేజ్, గీతం స్కూల్, శ్రీభాస్కర్ స్కూల్ ప్రభుత్వ కార్యాలయ లు, సంస్థలకు వెళ్ళి జలకాలుష్య నివారణకు ప్రతిఒక్కరు మట్టి గణపతిని పూజించాలని ప్రచారం చేసారు. అనంతరం దరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు సురేఖ సభ్యులు జిల్లా కలెక్టర్ షాన్మోహన్, డి.ఎఫ్.ఓ. భరణిలను కలసి మట్టి వినాయక ప్రతిమలను అందించారు. ఈసందర్భంగా డి.ఎఫ్.ఓ. భరణి మాట్లాడుతూ జలకాలుష్యని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలన్నారు.కాకినాడ భానుగుడి సెంటర్లో పెద్దఎత్తున మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార నిర్వహిస్తున్నట్లు ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు శిమకుర్తి సురేఖ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నరసింగరావు. వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరరావు, ట్రెజరర్ మురళీకృష్ణ సోహన్, మాలతి, జష్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం విజయవంతం చేయాలి

- ఆర్డీవో ఇట్ల కిషోర్

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** ఈ నెల 7న జరిగే వినాయక చవితి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్డీవో ఇట్ల కిషోర్ కోరారు. కాకినాడ డివిజన్ లో వినాయక చవితి, గణేష్ నిమజ్జనము నిమిత్తం వివిధ శాఖల ద్వారా చేపట్టబోవు ఏర్పాట్లపై గురువారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఇట్ల కిషోర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్లు, భద్రతా పరముగా తీసుకొనవలసిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాకినాడ రెవిన్యూ డివిజినల్ అధికారి ఇట్ల కిషోర్ మాట్లాడుతూ ముఖ్యముగా కాకినాడ డివిజన్ లో, కాకినాడ పట్టణం జగన్నాధపురం వద్ద, కాకినాడ రూరల్ సూర్యారావుపేటలో ప్రతి ఏటా పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జన ఉత్సవము జరుగుచున్నందున సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యముగా తాగు నీరు, విద్యుత్, పారిశుద్యం ఏర్పాట్లును సంబంధిత మున్సిఫల్ మరియు పంచాయితీ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన భారీ క్రేన్లు పోర్టు డిపార్టుమెంటు ఏర్పాట్లు చేయాలని అదేవిధముగా భద్రతా పరంగా భారీకేడ్లను రోడ్లు భవనముల శాఖ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యముగా ప్రతియేట విగ్రహాల ఏర్పాట్లు పెరుగుచున్నందున భద్రతా పరంగా పోలీసు శాఖ వారికి సమాచారము తెలియజేయాలని ఉత్సవ కమీటిలకు ఆర్డీవో సూచించినారు. అదేవిధముగా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన ప్రదేశములలో గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయవసినదిగా మత్సశాఖ అధికారులను ఆదేశించారు. గణేశ



ఉత్సవ కార్యక్రమాలు,నిమజ్జన కార్యక్రమములను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి గణేశ ఉత్సవాలు విజయవంతానికి కృషి చేయాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశములో కాకినాడ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు రఘువీర్ విష్ణు మాట్లాడుతూ నిర్దేశించిన ప్రాంతములో మాత్రమే నిమిజ్జన కార్యక్రమము నిర్వహించాలని గణేశ ఉత్సవ సమితికి సూచించారు. తద్వారా ఏ విధమైన ప్రమాదములు జరుగుటకు అవకాశము ఉండదని ఆయన అన్నారు. సమావేశములో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి పీ.త్రినాథ్ రావు, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ డి.ఇ. మాధవి, నగర గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, జిల్లా బీజేపి అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మునిసిపల్, పంచాయితీ, అబ్కారి, అగ్నిమాపక శాఖ, వైద్యఆరోగ్య శాఖ, పోర్టు,మత్స్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, రోడ్లు భవనములు శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పండూరు ఉపాధ్యాయుడు ఎంవివి సత్యనారాయణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కాకినాడ రూరల్ మండలం పండూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న ముమ్మిడి వీర వెంకట సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈయన ఆంగ్ల ఉపాధ్యాయునిగానూ, స్కౌట్స్ అండ్ గైడ్ జిల్లా సెక్రటరీ గాను సేవలందించుచున్నారు. వీరు గతంలో జిల్లాలో ఉపాధ్యాయులకు బేసిక్ ట్రైనింగ్ ఇప్పించడంతో సహకరించారు. వీరు తమ సబ్జెక్టులో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో సఫలీకృతం అయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో అందచేయనున్నారు. వీరిని పండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహచర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

# జీవితానికి మార్గదర్శి గురువు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ప్రతి విద్యార్థి జీవితానికి ఉపాధ్యాయుడు మార్గదర్శి అని నరసాపురం పార్లమెంట్ బీజేపీ మీడియా ఇంచార్జి నరిశే సోమేశ్వరరావు అన్నారు. రామారావు పేటలోని స్మార్ట్ జాయ్ కిడ్స్ స్కూల్లో యువ మోర్చా అధ్యక్షులు గరగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సోమేశ్వరావు తొలుత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, జ్యోతిరావుపూలే, సావిత్రి భాయ్ పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా సోమేశ్వరావు మాట్లాడుతూ గురువు మన జీవితానికి మార్గదర్శి అన్నారు. విలువలతో కూడిన జీవితాన్ని ఇస్తారని వారికి ఎటువంటి స్వార్థం ఉండదని తెలిపారు. గురువు చెప్పని విద్య అసంపూర్ణం అని, విద్యార్థులు గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా జిల్లా నాయకులు నారాయణ,తుమరాడ చిన్న పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో ....

- మేము సైతం అంటూ రాజమండ్రి సెంట్రల్ జైల్ ఖైదీలు
- 25,000 మంది బాధితులకు టమాటా బాత్ ప్యాకెట్లు





**రాజమహేంద్రవరం, పెన్ ఫవర్, సెప్టెంబరు 5 :** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు మేము సైతం అంటూ పెద్దమనసుతో సాయానికి ముందడుగు వేశారు. జైలు పర్యవేక్షణాధికారి ఎస్ రాహుల్ నేతృత్వంలో పాతిక వేల మందికి టమాటా బాత్ (ఉప్మా) ప్యాకెట్లు సిద్ధం చేసి గురువారం తెల్లవారు జామున విజయవాడకు పంపించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి వారి ఆదేశాల మేరకు, జైళ్ల శాఖ డీజీ కుమార్ విశ్వజిత్ ప్రోద్బలంతో ఖైదీలు శ్రమించి టమాటా బాత్ తయారు చేశారు. ఒక్కో ప్యాకెట్ లోని 300 గ్రాముల ఉప్మాను ప్రత్యేక ప్యాక్ లలో పొట్లం గా కట్టారు. కలెక్టర్ పర్యవేక్షణలో వీటిని విజయవాడలోని బాధితులకు అందించేందుకు పంపించారు. పర్యవేక్షణాదికారి దగ్గరుండి స్వీయ పర్యవేక్షణలో ఈ అల్పాహారం తయారు చేయించారు. గతంలో కరోనా సమయంలో కూడా రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు లక్ష మాస్కులు తయారుచేసి (కుట్టి) ఇవ్వటం గమనార్హం. ఖైదీలు మానసిక పరివర్తన ద్వారా పెద్ద మనసు చేసుకొని ఇలాంటి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడంలో సెంట్రల్ జైల్లోంచే తమ వంతు మానవతా సహాయాన్ని అందించడం ఎంతో ఆనందమని సూపరింటెండెంట్ శ్రీరామ్ రాహుల్ పేర్కొన్నారు. ఆపదలో బాధితులను ఆదుకోవటం మానవత్వమని ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ఈ జల విపత్తు వేళ దాతలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్, జైలు శాఖ డీజీ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడిన ఖైదీలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు , అభినందనలు తెలిపారు.

## గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జె.ఎన్.టి.యు కాకినాడ అలుమ్ని ఆడిటోరియం నందు నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులందరికి దుశ్శాలువా కప్పి మెమోంటూ అందించే సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి కి ఘన నివాళి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**మాజీ కౌన్సిలర్ సింగం పట్టాభికి పలువురు ఘన నివాళులు అర్పించారు. సింగం పట్టాభి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా సింగం పట్టాభికి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ తాడేపల్లి గూడెం పట్టణానికే కాకుండా గిరిజన కుటుంబాలకు పట్టాభి చేసిన సేవలు మరువలేనివన్నారు. అందుకే ఆయనను గిరిజన రత్న అని పిలుస్తారని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకు, పట్టణానికి పూడ్చులేనిది అన్నారు. ఈయన వెంట మాజీ ఏఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ వైసీపీ నాయకులు బొద్దాని శ్రీనివాస్ , తాళ్ల ప్రసాద్ , మారిశెట్టి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన తాడేపల్లిగూడెం పట్టణంలోని నాలుగో వార్డ్ బేతవారి వీధిలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.

బొబ్బిలి దేవి (50) అనే మహిళ బేతవారి వీధిలో నివసిస్తోంది. ఈమెకు ముగ్గురు ఆడపిల్లలు. ఈమె భర్త గత కొంతకాలం క్రితం మృతి చెందాడు. దేవి తనకు కలిగిన ముగ్గురు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి అత్తారింటికి పంపింది. ఈమె మాత్రమే ఒంటరిగా నివసిస్తోంది. దేవి గురువారం ఉదయం లేవకపోవడంతో అదే అపార్ట్మెంట్లో ఉన్న వారు తలుపుకు గడియ పెట్టి ఉండటంతో లోనికి వెళ్లి చూసేసరికి మృతిచెంది ఉండడం గుర్తించారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు. వారు విచారణ చేస్తున్నారు. అయితే ఈమె మెడకు టవల్ చుట్టి ఉండడంతో ఎవరో హత్య చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు తాడేపల్లిగూడెం సిఐ సుబ్రమణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో పెనుగులాట జరిగినట్టుగా పరిసరాల వస్తువులు బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి.

## పూజా పుస్తకాన్ని ఆవిష్కరించిన విక్రమాదిత్య



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**ఇంటింటా చేసుకునే వినాయక వ్రత పూజా పుస్తకాన్ని టిడిపి యువనేత అల్లూరి విక్రమాదిత్య గురువారం అన్నదేవరపేటలో ఆవిష్కరించారు. పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామ చంద్రమూర్తి, బిజేపీ ఓబీసీ యువమోర్చ అధ్యక్షులు కలిశెట్టి సన్యాసి నాయుడు సంయుక్తంగా వెయ్య పుస్తకాలని ఉచిత భక్తి కానుకగా అందించడాన్ని విక్రమాదిత్య అభినందించారు. రచయిత పరస రాధాకృష్ణను అభినందించారు. ఆధ్యాత్మిక సేవా భావం మనుషుల్లో సద్భావాన్ని పెంచుతుందని విక్రమాదిత్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి శ్రీరామచంద్రమూర్తి, యువ పారిశ్రామికవేత్త జి.వి.ప్రసాద్, కూచిపూడి లక్ష్మణరావు, కొర్లపాటి దత్తుడు, బోడపాటి కాశీ, బిజెపి నేత సన్యాసి నాయుడు, టిడిపి యువగళం సభ్యులు కూచిపూడి గణపతి, తొండేపు భరత్, అబ్బులు, జాన్ బాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి 2 లక్షలు విరాళం అందించిన సాత్విక్

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 5:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ 2 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు సాత్విక్ తరఫున ఆయన తల్లిదండ్రులు టి రంగమణి ,ఆర్ కాశీ విశ్వనాథ్ గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి చెక్కును అందజేశారు. వరద బాధితులకు తమ వంతు సహాయం అందించిన సాత్విక్, ఆయన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ అభినందించారు.



# కె.జగన్నాధపురం హైస్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్, 5:**అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వివేకానంద సేవా సమితి నాయకులు గనిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులకు, ఎంపీ స్కూల్ ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్ లకు నాన్ టీచర్స్ స్టాఫ్ కి శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేసారు. ఈ సందర్భంగా గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం పంచుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులను దైవంగా భావించాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్ది ఉన్నత స్థితిలో ఉండేలా చేసేవారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లాది మల్లి బాబు మాస్టారు, వార్డ్ మెంబర్ శ్రీకాకోలపు రాధాకృష్ణ, యనమదల వెంకటరమణ, తాడినాటి వెంకటేశ్వరరావు, నల్లా మణికంఠ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సూర్యకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





### కే జగన్నాధపురం హైస్కూల్లో

**అయినవిల్లి/అమలాపురం పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ సెప్టెంబర్5:**
కె.జగన్నాధపురం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వివేకానంద సేవా సమితి నాయకులు గనిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులకు, ఎంపీ స్కూల్ ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్ లకు నాన్ టీచర్స్ స్టాఫ్ కి శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేసారు. ఈ సందర్భంగా గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం పంచుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులను దైవంగా భావించాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్ది ఉన్నత స్థితిలో ఉండేలా చేసేవారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లాది మల్లి బాబు మాస్టారు, వార్డ్ మెంబర్ శ్రీకాకోలపు రాధాకృష్ణ, యనమదల వెంకటరమణ, తాడినాటి వెంకటేశ్వరరావు, నల్లా మణికంఠ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సూర్యకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి విధి విధానాలు తెలియజేయాలి. ఎమ్మెల్యే నల్లమిల్లి....

**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 5** ప్రతి ఇంటికి వెళ్లిబిజెపి విధివిధానాలు తెలియజేసి సభ్యత్వ నమోదు చేయాలి అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలంపాలమూరు గ్రామంలో అనపర్తి బిజెపి కన్వీనర్ శివరామరాజు అధ్యక్షతన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాలకు పరిశీలకులను వేసామని తెలిపారు. మండల బాధ్యులు, పరిశీలకులు,బిజెపి నాయకులు సమన్వయంతో పనిచేసి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని అన్నారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సభ్యత్వ నమోదు ఆన్ లైన్ ధ్రుపత్రాన్ని ఆయనకి అందించారు. వందమంది చేత సభ్యత్వాలు చేయించినకార్యకర్తక్రియాశీలక కార్యకర్తగా బాధ్యతలు అప్పగిస్తారు. క్రియాశీలక బాధ్యతలు తీసుకున్న తర్వాత పార్టీ పదవులు



పొందవచ్చు అని అన్నారు. వందమంది వైసీపీ కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బండి మృతి టిడిపికి తీరని లోటు:పితాని వెంకట్



**పెనుమంట్ర ,పెన్ పవర్,సెప్టెంబర్-05:**తెలుగుదేశం పార్టీ ఆచంట మాజీ జెడ్పిటిసి బండి రామారావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ అన్నారు. గురువారం ఆచంటలోనే ఆయన స్వగృహంలో బండి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం తెలుగుదేశం పార్టీలో అంకితభావంగా పనిచేసే పార్టీ బలోపేతానికి ఆశయాలకు పాటుపడిన మహోన్నత వ్యక్తి బండి రామారావు అని కొనియాడారు. ఆచంట ఉపసర్పంచిగా, జడ్పిటిసి గా ఆచంట మండల ప్రజలకు ప్రజా సేవకుడిగా పనిచేసిన రామారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేతా మీరయ్య, టౌన్ టిడిపి అధ్యక్షులు నెక్కంటి ప్రభాకర్, సీతారాం, దొంగ నాగార్జున, కేత మురళి, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయుడు వెలిగే కొవ్వొత్తిలాంటి వాడని ఎంతోమందిని వెలిగించే సామర్థ్యం ఆయనకు ఉందని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ అన్నారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగానే కాకుండా ఎంతోమందికి ఆదర్శమని, ఆయన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని ఆయన సేవలను సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు కొనియాడారు. ఉపాధ్యాయుడిగానే కాకుండా ఎన్నో పదవులను రాధాకృష్ణన్ అధిరోహించారని, ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయనను అనుసరించాలని సంస్థ గౌరవ డైరెక్టర్ గోకవరపు బాబులు అన్నారు. సమాజంలో గురువు స్థానం ఎంతో చిరస్మరణీయమైనదని, గురువే లేకపోతే సమాజం గుడ్డిగా మారుతుందని సంస్థ జిల్లా కన్వీనర్ వాసిబోయిన చంద్రయ్య అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు మారిశెట్టి నాగేశ్వరరావు, పరస శ్రీరామచంద్రమూర్తి, శాస్త్రి లను పూలమాలలు, దుశ్శాలువాలతో, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు వెంకటేశ్వరరావు, సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతరావు, సాయన సుబ్బారావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, ఇంజరపు వెంకట కృష్ణ సత్యనారాయణ, కొప్పాక వెంకటేశ్వరరావు, వల్లభని వీర్రాజు, తుంపూడి నాగ భూషణ గుప్తా, చెరుకు ఆంజనేయులు, అడదాడి వెంకటేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవునికన్నా గొప్పవాడు గురువు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**దేవుని కన్నా గొప్పవాడు గురువు అని పలువురు వక్తలు అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా జాతీయఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, డాక్టర్ గాదిరాజు రంగారాజును సత్కరించారు. భీమవరం బధిరుల పాఠశాల లో శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ కె. తిరుమల రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా విద్యాశాఖధికారి ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ అజ్ఞానం చీకటిని పారదోలి విజ్ఞానకాంతులు పంచే గురువు దేవుడు కన్నా గొప్పవాడన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, సిహెచ్. ఝాన్సీ, అరసవిల్లి సుబ్రహ్మణ్యం, కలిగొట్ల గోపాల శర్మ, నందమూరి రాజేష్, ఎస్ కె చాంద్ బాషా,మురళి కృష్ణ,పద్మనాభ రాజు,చందు తదితరులు పాల్గొన్నారు.ప్రసాద్ రాజు, ఝాన్సీ, తిరుమల రావు, చందు, శైలజ, విజయ తదితర ఉపాధ్యాయులను సత్కరించారు. విజేతలకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు.

## వంతెన పై నుండి ప్రవహిస్తున్న పోతవరం కాలువ



**వై రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** బుధవారం కురిసిన భారీ వర్షానికి పోతవరం కాలువ వంతెన పై నుండి ప్రవహిస్తుందని స్థానికులు తెలిపారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో మండలంలో అప్పర్ పార్ట్ లో భారీ వర్షాలు కురిసాయని తెలిపారు. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి పోతవరం ధారగడ్డ మధ్యలో ఉన్న కాలువ వంతెన పైనుండి ప్రవహించడంతో పోతవరం సంతకు వెళ్లే జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారనితెలిపారు. వంతెన ఎత్తు పెంచి కట్టి ఉంటే వరద ప్రభావం ఉండేది కాదని స్థానికులు అంటున్నారు.

# కాలువ త్రవ్వకాల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి:పితాని వెంకట్



పెనుమంత్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 05:పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామం నుండి ఘట్టాల దెబ్బ వరకు ఉన్న గంగాలమ్మ డ్రైనేజీ ముంపు ప్రాంతాన్ని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ గురువారం పరిశీలించారు. సిద్ధాంతం బస్టాండ్ వద్ద ఏర్పడిన ఈ డ్రైనేజీ కారణంగా పలు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని ఈ కాల్వ తవ్వకాల పనులు చేపట్టాలని స్థానికులు ఆయనను కోరారు. ఇప్పటికే ఈ డ్రైనేజీ ఆక్రమణకు గురైందని ఆక్రమణలో తొలగించి కాలవ తవ్వకాలు చేపడితే మురుగు సమస్య తీరుతుందని స్థానికులు తెలిపారు. దీంతో డ్రైనేజీ అధికారులతో పితాని వెంకట్ సంఘటనా స్థలం నుండి ఫోన్ లో సంభాషించారు. ఈ తవ్వకాల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముంపు శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టిలో పెట్టి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిద్ధాంతం సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి), ఎంపిటిసి పితాని శేఖర్, కట్టా శ్రీనువాసు ,కౌరు శ్రీరామమూర్తి, బొబ్బిలి శ్రీను, దార్లంక మారుతి, దార్లంక శివరామ కృష్ణ, లక్కు వర్మ వెన్నపు వెంకటేశ్వరరావు, తానేటి మదన్, చింతపల్లి జేమ్స్ మరియు ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.


## విజయవాడ వరద బాధితులకు ఫుడ్ పంపిణీ



**పెనుమంత్ర, పెన్ పవర్,సెప్టెంబర్-05:**మండలంలోని మార్టేరు రెడ్డి సేవా సంఘం సహాయార్థం విజయవాడ వరద బాధితులకు ఫలావు పేకెట్లు, వాటర్ బాటిల్స్, పాలు ప్యాకెట్లు పెరుగు ప్యాకెట్లు గురువారం పంపించడం జరిగింది. పెనుమంత్ర తాసిల్దార్ వై రవికుమార్, కలెక్టర్ నాగరాణి పర్యవేక్షణలో వరద బాధితులకు సహాయార్థం ఫుడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు కోణాల చంద్రశేఖర్ రెడ్డి ( ఆచారి), ఉపాధ్యక్షులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, కర్రి అచ్యుత రామారెడ్డి, తాసిల్దార్ వై. రవికుమార్, సంఘం సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## గురువు లేనిది వీరందరూ లేరు

ఎంఈఓ టి.రామ్మూర్తి.



**టి.నరసాపురం, పెన్ పవర్, సెప్టెంబర్.5:**లాయర్ లేకపోతే న్యాయం లేదు డాక్టర్ లేకపోతే వైద్యం లేదు ఇంజనీర్ లేకపోతే కట్టడాలు లేవు ఉపాధ్యాయుడు లేకపోతే వీరందరూ లేరు అని మండల విద్యాశాఖాధికారి టి.రామ్మూర్తి అన్నారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీ నర్సాపురం లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జి.ఎస్.ఎన్.వి కృష్ణారావును పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం సాధించిన ఉత్తమ పాఠశాల గా ఎంపికైన అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి .ఎస్ .బి శంకర్రావును మరియు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్ పుష్పావతి వి .శిఖామణి ల ను ఘనంగా సన్మానించారు అనంతరం మండల స్థాయి ఉపాధ్యాయులు మండల విద్యాశాఖాది కారులైన టి.రామ్మూర్తి, ఎస్.కళ్యాణి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల యూనియన్ నాయకులు లక్ష్మణ్, గణేష్ ,రవికుమార్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు







- డాక్టర్ నాయుడుకు సర్ ఆర్థర్ కాటన్ అవార్డు.
- అధ్యాపకులకు రాధాకృష్ణ అవార్డు.

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.భారత మాజీ రాష్ట్రపతి, ఎందరో గురువులకు మార్గదర్శి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కీలక భాగం అధ్యాపకులు దేనిని , విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత తీసుకున్న అధ్యాపకుల%శీ%దరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదని, అజ్ఞానాన్ని రూపుమాపి జ్ఞాన కాంతులు వెలిగించే అధ్యాపక వృత్తి చాలా గొప్పదని అన్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడుకు ఈ సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ అవార్డును అందించి సత్కరించారు.

కెమిస్ట్రీ విభాగాధిపతి కే సురేష్ కుమార్ కు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ఎం జానకి రామారావుకు ఉత్తమ అధ్యాపకులుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డును అందజేశారు. సన్మాన గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు ఆదిత్య యాజమాన్యానికి, డైరెక్టర్ నాయుడుకు, మానికిరెడ్డి సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు జ్ఞాపికలను అందించారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తేజేశ్వరరావు మరియు గౌరీ ప్రియ , ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వి ఎస్ ఎన్ కుమార్ మరియు అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైందని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి తెలిపారు. సంస్థ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ గురువే విద్యార్థుల జీవితానికి మార్గదర్శి అన్నారు. సమాజానికి అనుగుణంగా బావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా వినూత్న రీతిలో భోదన చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేన న్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో అక్షర వెలుగులు నింపడానికి గురువులు ఎంతగానో శ్రమిస్తారని కొనియాడారు. విద్యార్థులు ఎంత ఎదిగినా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జీవితంలో ఎప్పటికీ గుర్తుంచుకోవాలని కోరారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం టీవీఎస్ రంగారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజు, పేద, కుల, మత బేధం చూపించకుండా అందరిని సమానంగా చూసేది గురువేనన్నారు. గొప్ప గొప్ప మేధావులను ప్రపంచానికి అందించేది గురువులేనని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రుచి నాగేంద్ర చౌదరి, పులి ప్రసాద్, జుత్తుక నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, మరిచే రామకృష్ణ, సూరపరెడ్డి నరేష్, మొగలి గంగాధర్ కాయల మణికంత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు.



**టి.నరసాపురం.పెన్ పవర్,సెప్టెంబర్.5:** మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మొదటి బ్యాచ్ అయిన 1984?19 85 సంవత్సర కాలంలో చదివిన పూర్వ విద్యార్థులు గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఆ పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఇదే పాఠశాలలో మొదటి బ్యాచ్ లో చదివిన విజయరాజు ప్రస్తుతం కుక్కునూరు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా విజయ రాజును కూడా ఈ బ్యాచ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి కుమారి, వినుకొండ కుమార్ రాజు, కట్టిరెడ్డి వెంకటేశ్వరరావు, జగ్గయ్య ,విశ్వేశ్వరరావు, వెంకన్న బాబు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంత కంతకు పెరుగుతున్న గోదావరి వరద





- మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి
- ప్రధాన రహదారుల పైకి చేరిన వరద
- ప్రమాదపు టంచున ముంపు గ్రామాలు
- శబరి బ్రిడ్జి అంచును తాకుతూ ప్రవహిస్తున్న శబరి

**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 5.** కూనవరం వద్ద గోదావరి వరద ఉగ్ర రూపం దాల్చి ప్రవహిస్తుంది.గురువారం సాయంత్రం ఆరు గంటలకు 18.80 మీటర్లు (43.50 అడుగుల) వద్ద పెరుగుతూ మూడో ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహిస్తుంది.భద్రాచలం వద్ద 45.50 అడుగుల వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి నెమ్మదిగా పెరుగుతుంది.గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈ రోజు,రేపు వర్షాలు కురిస్తే ఇంకా ముంపు పెరిగే అవకాశం ఉంది.కూనవరం వద్ద అత్యంత ప్రమాద స్థాయికి చేరువలో వరద ప్రవాహం కొనసాగుతుంది.కూనవరం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పొలిపాక గ్రామం వద్ద మధ్యాహ్నం వరద నీరు చేరడంతో రాక పోకలు నిలిచి పోయాయి. కొండ్రాజు పేట ప్రధాన రహదారి పైకి మూడు రోజులుగా వరద నీరు చేరడంతో పది గ్రామాల ప్రజలకు మండల కేంద్రము కూనవరం వెళ్లేందుకు చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది.కూనవరం నుంచి వి ఆర్ పురం వెళ్లే శబరి బ్రిడ్జి నిర్మాణం అంచును తాకుతూ ప్రవహిస్తున్న శబరి నది.రైతులు వేసిన మిర్చి నారుమళ్లు వరద నీరు చేరడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తహసిల్దార్ నాగబాబు,ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి వరద ముంపు కు గురిఅయిన రహదారులను పరిశీలించారు.కూనవరం గిన్నెల బజార్, ఉదయ్ భాస్కర్ కాలనీ వాసులకు వరద ఉధృతి పై అప్రమత్తం గా ఉండాలని,ఇంకా వరద ఉధృతి పెరిగితే పునరావాస కేంద్రాలకు వెళ్లడం కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు. రహదారులు ముంపుకు గురి అయిన చోట రెవిన్యూ,పంచాయతీ అధికారులను నియమించి ప్రజలు వరద ప్రవాహం వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.వరద ముంపుకు గురిఅయేన కోండ్రాజు పేట గ్రామాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు.గోదావరి పరివాహక ప్రాంతాలు ఏటూరు నాగారం, పేరూరు, దుమ్ముగూడెం,భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం స్వల్పంగా తగ్గుతూ పెరుగుతూ దోబూచులాడుతుంది.దీంతో దిగువ ప్రాంతాల్లోని ముంపు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ కి కూలి నగదు



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 5.**విజయవాడ బుడమేరు వరద బాధితుల కోసం కూనవరం మండలం పోచవరం గ్రామస్తులు ఔదార్యం చాటుకున్నారు. రోజు వారీ కూలి పనులు చేసుకునే గ్రామస్థులు ఇంటికి రూ 200 చందాలు వేసుకుని రూ 20650 వసూలు చేయడం జరిగిందని గ్రామస్తులు చెప్పారు. వసూలు చేసిన ఈ నగదును సీఎం రిలీఫ్ ఫండ్ కి అందిస్తున్నాం అంటున్నారు. మాకు ప్రతీ ఏటా ఈ వరద బాధలు తెలుసు కాబట్టి వారి బాధ మా బాధగా భావించి, వారికి ఈ చిరు సహాయం అందిస్తున్నాం అని పోచవరం గ్రామస్థులు అంటున్నారు.

## ఉత్తమ గురువులకు ఘన సన్మానం



**పెనుమంత్ర,పెన్ పవర్,సెప్టెంబర్-05:**పెనుమంత్ర మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎంపీపీ కర్రి వాసు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఆలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సుబ్బారావు, మాముదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి హరిబాబు, మల్లిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ కే సాయి రెడ్డి, వనంపల్లి మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు కే నిర్మల, వెలగలేరు మండల పరిషత్ పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ, పెనుమంత్ర మండల పరిషత్ పాఠశాల (ఆర్) సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సిహెచ్ హరి రాజా

వనంపల్లి (పెనుమంత్ర) ఘనంగా సత్కరించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# ప్రతీ ఇంటా ఓ మొక్క నాటాలి





● ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి

**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ప్రతీ ఇంటా విరివిగా మొక్కలను నాటాలని, ఆ మొక్కలే మన జీవన మనుగడకు రక్షణగా ఉంటాయని ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఎల్ఐ సి 68 వ వార్షికోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన ప్లాంట్ ఏ లైఫ్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి మొక్కల పెంపకం గురించి విద్యార్థునులకు వివరించారు. అనంతరం పాఠశాలలో జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో ఎస్ఎం సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ సత్య నారాయణ సాహూ, సిఆర్ఎం మేనేజర్ వై శ్రీనివాసరావు. ఓఎస్ మేనేజర్ రేఖ. సేల్స్ మేనేజర్ బి. శ్రీనివాస్, పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రామకృష్ణ, డిప్యూటీ వార్డెన్ మడకం లావణ్య, సోషల్ టీచర్ పి.ఉమాదేవి, సీనియర్ టీచర్ సిహెచ్. లక్ష్మి తదితరులను ఎల్ఐసి తరుపున దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేద మెరిట్ విద్యార్థులకు ఎల్ఐసి ద్వారా గోల్డెన్ జూబ్లీ స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని వీటికి దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు

**పదోతగరతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే నగదు ప్రోత్సాహకాలు**

పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే బాలికోన్నతపాఠశాలలో పదోతరగతిలో 500 మార్కులు వాటి ప్రదము. ద్వితీయ, తృతీయ స్థానాలు సాదించిన విద్యార్థినులకు ప్రోత్రాహక నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థునులు ప్రదర్శించిన సాంస్కృతిక దింసా నృత్య ప్రదర్శనలో ఎస్ఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి యమ్. "కోదండరామ్, ఇతర నాయకులు, గనెయ్యా.. విశ్వనాథ్. బి. శ్రీనివాస్, రశ్వరరావు వీర కిషోర్, గోకవరం ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి వెంకన్న దొర, నాయకులు గోపినాధ్. జయకృష్ణ, రామమూర్తి, ప్రసాద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జేకే ట్రస్ట్ ద్వారా గృహ నిర్మాణ సామాగ్రి వితరణ.



**కూనవరం:,పెన్ పవర్, సెప్టెంబర్ 5.** రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలు ఈదురు గాలులకు కూనవరం గ్రామం లో ఉదయ భాస్కర్ కాలనీలో పలు ఇల్లు రేకులు పగిలిపోయి, మరికొన్ని గాలికి నేలమట్టం అయినాయి. గ్రామస్తులు జెకె సెట్ ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ సంప్రదించి గృహ నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా కోరడంతో ఆయన వెంటనే దెబ్బతిన్న మూడు గృహాలకు సిమెంట్ రేకులు, ఇనుప పైపులను గురువారం అందజేశారు. పి శ్రీను, ఎడ్ల ముత్యం, గార్ల ఈశ్వరమ్మ లకు సామాగ్రిని, బియ్యం ను అందజేశారు. వృద్ధురాలు,పుట్టుకతో వికలాంగురాలైన ఎడ్ల ఈశ్వరమ్మ ఆమె మాట్లాడుతూ రేకులు అమర్చుకొనుటకు నా వద్ద డబ్బులు లేవు అని ఆమె జమాల్ ఖాన్ కి తెలిపారు. నువ్వు రూపాయి ఖర్చు పెట్టవద్దు మా సిబ్బంది వచ్చి మీ ఇంటిపై రేకులు అమర్చి ఇస్తారు అని జమాల్ ఖాన్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు వాటిలినప్పుడు అందరూ కలిసి సమిష్టిగా తోచిన సహాయం చేసి బాధితులను ఆదుకోవాలని, బలహీన వర్గాల వారు ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రి సమకూర్చుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు మనమే మానవ దృష్టితో వారి అవసరాలను గుర్తించి సహాయ పడాలని ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూఫీ, ఎడవల్లి భాస్కర్, చిన్నారెడ్డి ,పొడియం అప్పారావు, ఉమామహేశ్వరరావు, ప్రకాష్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో రాణిస్తున్న కిషోర్ -మురళీకృష్ణరాయ



**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5.** గోపాలపురం శర్వాణి పాఠశాల కరస్పాండెంట్ రాపాక పని కిషోర్ విద్య సామాజిక సేవ రంగాల్లో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తాడేపల్లిగూడెం డైమండ్స్ లైన్స్ క్లబ్ పేరిచర్ల ఫౌండేషన్ ప్రతినిధి మురళీకృష్ణరాయ కొనియాడారు. విద్య రంగంలో అత్యున్నతమైన సేవలు అందించినందుకు గాను ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాపాక కిషోర్ ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెంలో కిషోర్ ను ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సేవలో ఎమ్మెల్యే వెంకట్రాజు



**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5.** వర్షాలు కారణంగా విజయవాడ నీరుతో నిండిపోయిన విషయం తెలిసిందే వరదల కారణంగా ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. ఆ సంఘటనలను చూచి స్పందించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు తన వంతు సహాయంగా విజయవాడ 21 వ వార్డులోని బాధితులకు అల్పాహార పొట్లాలు పంపిణీ చేశారు. వారికి కావలసిన త్రాగునీరు, పాలు, బిస్కెట్లు, అల్పాహారం బాక్సులు అందజేశారు. మూడు రోజులుగా ఎమ్మెల్యే విజయవాడ వెళ్లి నేరుగా బాధితులను కలిసి వారి అవసరాలను తెలుసుకొని వారికి కావలసిన పదార్థాలను సమకూరుస్తున్నారు. వరద బాధితుల సేవలో నిమగ్నమైన వెంకట్రాజును పలువురు అభినందిస్తున్నారు.

## జ్ఞాన ప్రధాత గురువు - ప్రిన్సిపాల్ నాగవేణి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5.** విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడేనని తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు నాగవేణి అన్నారు. స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్థానిక కళాశాల ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నాగవేణి మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు సమాజంలో గురువులకు ఎంతో ఉన్నతమైన స్థానం ఉందన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది కేవలం తరగతి గదిలో మాత్రమేనని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి నాణ్యమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యా లను సాధించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. అంతకుముందు అధ్యాపకులు ప్రిన్సిపల్ నాగవేణి కి శాలు వ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు





**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5.** గోపాలపురం మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. సెప్టెంబర్5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరంలో కలెక్టర్ ప్రశాంతి చేతులమీదుగా గురువారం ప్రశంస పత్రాలు అందుకున్నారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గా పనిచేస్తున్న కప్పల ఝాన్సీ రాణి, రాజంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు షేక్ వల్లి, హుకుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు లు గోపాలపురం మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ ముగ్గురు రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.



● శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల లో



**అమలాపురం టౌన్ పెన్ పవర్ సెప్టెంబర్ 5 :**స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు గురువారం శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల నడుమ ఘనంగా నిర్వహించారు ముందుగా కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు , ప్రిన్సిపల్, కే మనోహర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించి ఆయన విద్యకి ఇచ్చిన ప్రాధాన్యత ను గురించి ప్రసంగించారు తదుపరి గురుపూజోత్సవ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులను సన్మానించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని ,విద్యార్థులు, నృత్య ప్రదర్శనలతో పాటు సినీ గేయాలకు డాన్సులు వేస్తూ సందడి సందడిగా హంగామా చేశారు

ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె..వి..ఆర్ నరసింహారావు, మరియు ప్రిన్సిపల్ కే .మనోహర్, వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్ ,కే శ్రావణ్ దిలీప్, చోడే జాన్ పాల్, కె హేమావిజిత, సౌందర్య రోజా, ఏలంగి వరప్రసాద్, మల్లిపూడి విజయలక్ష్మి, సంసోన్, కే వెంకటేష్, శ్రీనివాస్, శ్రీలక్ష్మి, సూర్యకుమారి గ్రామ సర్పంచులు గంగుమళ్ల ఏసుబాబు, పెనుమాల సునీత ఏడుకొండలు, ఉపాధ్యాయులు రాయుడు శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు




## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ.



● కిమ్స్ ఆసుపత్రి నందు కొలువై ఉన్న ఆలయంలో



**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ పరిధిలోని కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తెల్లవారుజామున స్వామివారి ఆలయంలో చోరీ జరిగింది.

ఆసుపత్రి ప్రాంగణంలో అడుగడుగునా సీసీ కెమెరా పర్యవేక్షణలో పటిష్ట భద్రత తో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కోనసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ (కిమ్స్) లో దొంగతనం కలకలం రేపుతుంది సుమారు కోటి రూపాయలు విలువచేసే బంగారం, వెండి, నగదు అపహరించినట్లు విశ్వాసనీయ సమాచారం సంఘటన స్థలానికి చేరుకున్న అమలాపురం రూరల్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ఉదయం నుండి క్లూస్ టీమ్స్ వేలిముద్రలు ఆధారాల సేకరించే పనిలో నిమగ్నమై ఉన్నారు ఆలయంలో ఉండాల్సిన హుండీని అపహరించి 200 మీటర్ల దూరం తీసుకువెళ్లి హుండీలో డబ్బులు అపహరించి పరారైన దొంగలు పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 5 :**మండలంలో ఉన్న వివిధ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని, ఆయన సేవలను పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు.

## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ
- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. సామర్లకోట పట్టణ పరిధిలోని స్థానిక అయోధ్యరామాపురంలో గల పీఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత మెంటార్, హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా లోకానికి ఆదర్శప్రాయుడని, అధ్యాపక వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని, ప్రతీ గురువు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లూరి వైకుంఠం, లీలాకుమారి దంపతులు సమకూర్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించిన అనంతరం ఉపాధ్యాయులు, విగ్రహ దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ అక్కిన చక్రధర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమారస్వామి, ఏస్ఎంసి మాజీ చైర్మన్లు చందలాడ శ్రీనివాసు, నక్కా జానకిరామయ్య, వల్లూరి గాంధీ, ఉపాధ్యాయులు జి. గోవిందు, కె. అరుణ, ఏ.ఎల్.వి. కుమారి, కె.వి.వి. సత్యనారాయణ, కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతాం





- ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి
- వంద గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** గిరిజన ప్రాంతంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను ఎల్ఐసీ ద్వారా చేపడతామని రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి అన్నారు. గురువారం జీవిత బీమా సంస్థ 68వ వార్షికోత్సవ వారోత్సవాల సందర్భంగా గంగవరం మండలం కురమగొంది గిరిజన గ్రామంలో వంద గిరిజన కుటుంబాలకు రూ.10 వేల రూపాయిలు విలువచేసే నిత్యా వసర సరకులను కిట్లును సీనియర్ డివిజనల్ మేనేజర్ కె. సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోకవరం బ్రాంచ్ మేనేజర్ కె.విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు బీమా అవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు ఎల్ఐ సి ద్వారా వలు సామాజిక సేవా కార్యక్రమాలను వారోత్సవాలు సందర్భంగా చేపట్టడం జరిగించన్నారు. దీనిలో భాగంగా గతంలో గోకవరం బ్రాంచి పరిధిలో ని రంపచోవరం ఏరియా అసుప త్రికి అక్సిజన్ కిట్లు. శ్రీ రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలకు వ్యాను సమకూర్చడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదన లో కొంత మొత్తం పొదుపు చేసి బీమా పాలసీ తీసుకోవడం ద్వారా కుటుం బానికి ఆర్థిక భరోసా కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సిఆర్ఎం మేనేజర్ వై శ్రీనివాసరావు, ఓఎస్ మేనేజర్ రేఖ, సేల్స్ మేనేజర్ బి. శ్రీనివాస్. ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి యమ్. కోదండరాం. ఇతర నాయకులు, గనయ్యా, విశ్వనాథ్. బి.శ్రీనివాస్. ఈశ్వరరావు. వీర కిషోర్. గోకవరం ఎల్ ఐ సి ఏజెంట్స్ యూనియన్ కార్య దర్శి నాగరాజు, కోశాధికారి వెంకన్న దొర, జయకృష్ణ.పట్నాయక్. రామమూర్తి, ప్రసాద్, అప్పారావు, విఆర్వో వెంకన్నదొర. గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** భగవద్గీత సర్వమానవాళికి అనుసరణీయమని సనాతన ధర్మ గీతా ప్రచారకులు మల్లిఖార్జునస్వామి అన్నారు. మండల పరిధిలోని ఆర్.బి. కొత్తూరు గ్రామంలో గురువారం భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ గీతా ప్రచారకులు మల్లిఖార్జునస్వామి ప్రసంగిస్తూ శ్రీమద్ భగవద్గీత నిస్వార్థ కర్మ యోగం, జ్ఞానం, భక్తి, కర్మలను ప్రబోధించే ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ గ్రంథమని, గీతను నిత్యం చదువుతూ పారాయణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత, భగవంతుని పట్ల భక్తి ప్రపత్తులు కలుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి సత్యకుమార్, మార్ని సూర్యనారాయణమ్మ, ప్రత్తిపాటి వీరకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గురువులు భవిష్యత్తు నిర్దేశకులు



**కరప, పెన్ పవర్,సెప్టెంబర్ 5:** గురువులు భవిష్యత్తు నిర్దేశకులని భావిభారత పౌరులకు మార్గదర్శకులని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక అలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప మండలం నడకుదురు హైస్కూల్ నందు అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకె గోవిందరాజులు మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకెశివ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అలయన్స్ 106 గవర్నర్ ఆలైవనం శ్రీనివాసరావు ముఖ్యఅతిదిగాను అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు విశిష్ట అతిధి గాను విచ్చేశారు. మొదటిగా శ్రీ సర్వేపల్లి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి నివాళు లు అర్పించడం జరిగింది. డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తల్లిదండ్రులు మనల్ని పెంచి పోషిస్తే గురువులు మనల్ని విద్యావంతులుగా చేసి మంచి నడవడిక నేర్పించి దిశా నిర్దేశం చేసి మనల్ని మంచి బాటలో తీర్చిదిద్దే వారే ఉపాధ్యాయులు అని అన్నారు. గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఎప్పుడూ ఉపాధ్యాయులని గౌరవించాలని వారి నుంచి సంస్కృతి సంప్రదాయాలు అన్ని నేర్చుకుని మనం భవిష్యత్ తరాలకి ఉపయోగపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కె మురళి బాబు, కరీముద్దీన్, డివిఎస్ లక్ష్మి కుమారి, రాజసింహ వర్మ, పుష్పలత, కే దుర్గారావు ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో అలై పెంకె గోవిందరాజులు,పి. శివ, అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మారామ్ కార్యదర్శి వీరభద్రరావు, స్వాతి, అహల్య, సత్యవేణి, రాజగోపాలరావు, లక్ష్మణ్, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :**నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాదికారి ఎమ్ కొండలరావు మరియు జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ అధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను చేపడుతున్న "మినీ జాబ్ మేళా" లో భాగంగా, గురువారం %చీూజ% బొమ్మూరు , రాజమండ్రీ "మినీ జాబ్ మేళ" నిర్వహించడం జరిగింది . ఈ జాబ్ మేళా లో 3 కంపెనీలు పాల్గొన్నాయని 86 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 23 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్ ఎ సి సహాయ సంచాలకులు రాజు పెరుమాళ్, స్కిల్ డెవలప్మెంట్- జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రియ లు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజం ఏర్పాటుకు ఉపాధ్యాయులే కీలకపాత్ర : కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ





ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -5:**ఉత్తమ సమాజం ఏర్పాటుకు ఉపాధ్యాయులే కీలకపాత్ర వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు.గురువారం భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. తొలుత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రభారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి ఎంతో వన్నె తెచ్చారన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరు వారి గురువులను సత్కరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను మూడో తరగతి చదివే రోజుల నుండి నేటి వరకు ఉపాధ్యాయుల దినోత్సవంలో క్రమం తప్పకుండా పాల్గొంటున్నానని, నేడు మంత్రి హెూదాలో పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు. జాతి, దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ప్రధానమైనది అన్నారు. విద్యార్థులను ప్రవర్తనలో ఆదర్శంగా తీర్చిదిద్దడం, చెడును, అజ్ఞానాన్ని తొలగించే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.90 శాతం మార్కులు సాధించడం కన్నా, 70 శాతం మార్కులు వచ్చి సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, సత్ప్రవర్తన కలిగిన వారుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు.విద్యార్థి దశలో మంచి కన్నా చెడును త్వరగా గ్రహిస్తారని ఈ విషయాన్ని గమనించి మంచి మార్గం వైపు మళ్ళించాలన్నారు. పని ఒత్తిడి పెరిగిన కారణంగా పాఠశాలలో సరిగ్గా బోధించలేని పరిస్థితుల నుండి ఉపాధ్యాయులకు అప్పగించే జనాభా లెక్కలు, సర్వే తదితర పనుల నుండి మినహాయింపు ఇచ్చేలా ఆలోచన చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్య తప్ప వేరే పరిజ్ఞానం లేకుండా చేస్తున్నారని, ఇది సరైనది కాదన్నారు. ఉపాధ్యాయులందరూ గుర్తింపు పొందే స్థితిలో ఉండాలని, విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు విషయ పరిజ్ఞానాన్ని నేర్పించి వారు ఆకలింపు చేసుకునేలా తీర్చిదిద్దాలన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి మెట్లు అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులుగా మంచి గుర్తింపు పొందుతారన్నారు. విద్యార్థులను ప్రభావితం చేసి ఉన్నత స్థాయికి తీసుకురాగలిగిన శక్తి ఉపాధ్యాయులలోనే ఉందన్నారు. ప్రత్యేక అవసరాలు పలికిన పిల్లలకు భవిత సెంటర్ల ద్వారా విద్యను అందిస్తున్నామని తెలిపారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నన్ నయీమ్ ఆస్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 40, 50 మందితో తరగతిగది నిర్వహించడం ఉపాధ్యాయునికి చాలా కష్టమైనదని, అయినను విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఘనమైనదన్నారు. విద్యార్థులను సమాజానికి ప్రయోజనకారులుగా, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ నిరంతర కృషి చేస్తున్నదని తెలిపారు. విద్యాశాఖలో జరుగుతున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా వివరించారు.తొలుత వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యారంగంలో విశేష కృషి చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పూలమాల వేసి, శాలువా కప్పి, మెమొంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి, సమగ్ర శిక్ష ఏపిసి పి.వై శ్యాంసుందర్, భీమవరం తణుకు ఉప విద్యాశాఖ అధికారులు పి నాగరాజు, డి మురళి సత్యనారాయణ, మధ్యాహ్న భోజనం కోఆర్డినేటర్ కృష్ణారావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, ఉత్తమ ఉపాధ్యాయులు, వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**ఉపాధ్యాయ దినోత్సవాని తాడేపల్లిగూడెం పట్టణ గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆరుగొలనులో జనసేన నాయకులు ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, మండల ప్రజాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఉప్పలపాటి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండేటి రవి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో పనిచేస్తున్న 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, ఆరుగురు రిటైర్డ్ టీచర్స్ ను, ఇద్దరు ఎంఆర్సి సిబ్బందిని, ఒక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభలో మండల విద్యాశాఖాధికా రులు హనుమ, జ్యోతి, మండల అభివృద్ధి అధికారి ఎం.విశ్వనాథ్ పట్టణ, మండల ఉపాధ్యాయ సంఘనాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చెయ్యాలి



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 5.**వర్షాల వల్ల వ్యవసాయ కూలీ పనులు,ఉపాధి పనులు లేక మండల ప్రజలు అర్ధాకలితో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా నివాస గృహాలు నాని దెబ్బతిని నివసించడానికి వీలు లేని రీతిలో కురుస్తుందని,పారిశుద్ధ్య కలుషిత నీరు నిల్వ ఉండే అనారోగ్య సమస్యలకు గురై నానా అవస్థలు పడుతున్నారని అన్నారు.ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకుల తో పాటు 25 కేజీల బియ్యం, టార్పాలిన్,దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం పోలవరం ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,స్థానిక సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలని నాగేశ్వరావు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,నాయకులు తాళ్లూరు శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లు,మహిళా నాయకురాలు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సమాచార చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- ఏవో రాజారావు



**గోపాలపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 5.** రైతులు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని గోపాలపురం మండలం వ్యవసాయ శాఖ అధికారి బి రాజారావు అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఈ చట్టాన్ని అక్టోబర్ 12 2005వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు అన్నారు. రైతులు తమకు కావలసిన అన్ని రకాల సమాచారాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ప్రతి కార్యాలయంలో ఈ చట్టానికి సంబంధించి నోటీసు బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత అధికారుల పేర్లు ఫోన్ నంబర్లు సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు రైతులు సద్వినియోగం చేసుకుని తమ కావాల్సిన సమాచారాన్ని అధికారుల నుండి పొందాలని రాజారావు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పదివేల వాటర్ బాటిల్స్ పంపిణీ

-ముందుకొచ్చిన శ్రీవల్లి ట్రావెల్స్ యాజమాన్యం

-బాధితులకు నిత్యవసర సరుకులు పలువురు పంపిణీ





**కాకినాడ,పెన్‌పవర్,సెప్టెంబర్5:**విజయవాడ వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపుమేరకు కాకినాడ శ్రీవల్లి ట్రాన్స్పోర్ట్ అధినేత ఎం.వి రమణ(చిన్న) ఆధ్వర్యంలో 10,వేల వాటర్ బాటిల్స్ తీసుకొని గురువారం విజయవాడ చేరుకుని బాధితులకు బాటిల్స్ పంపిణీ చేశారు.విజయవాడలో వర్షాలు,వరదలు కారణంగా ఇబ్బందిపడుతున్న వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని శ్రీవల్లి ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం మీడియాకు తెలిపారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు శ్రీవల్లి ట్రావెల్స్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయం అని పలువురు కొనియాడుతున్నారు. నదీపరీవాక ప్రాంతాల్లోను , పలు గ్రామాల్లోను అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.వరద నీరు కొన్ని ఇళ్లను ముంచేయడంతో వారందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఎంతో కృషిచేయడం జరుగుతోంది.వరదలతో ఇబ్బంది పడుతోన్న కుటుంబాలకు ప్రభుత్వం తరపున నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు అన్ని రంగాలు,శాఖల నుండి సాయం చేసేందుకు ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్టీవో మురళీకృష్ణ, మంచాల మణికంఠ, దేవు రవితేజ, గరక చిన్న, ఈశ్వరరావు,మురళి, విష్ణు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిటీ మరియు రూరల్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** రాజమహేంద్రవరం సిటీ మరియు రూరల్ ఏరియాల్లో పలుచోట్ల విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. ఎక్జిక్యూటివ్ ఇంజినీరు ఒక ప్రకటనలో తెలిపారు.

06.09.2024 ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 13:30 గంటల వరకు 11 కె .వి. స్వరూప్ నగర్ ఫీడర్ లైన్ లో పనులు మరమ్మత్తులు నిమిత్తం బత్తిని నగర్, ఆల్వాల్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, స్వరూప్ నగర్, సాయి దుర్గా నగర్, నారాయణపురం, సైక్లోన్ కాలనీ, మరియు గాదిరెడ్డి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మరియు ఉదయం 08.00 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు ఉపకేంద్రమునకు 33/11కేవి సెంట్రల్ వెజిటబుల్ మార్కెట్ నిర్వహణ నిమిత్తమై 11 కెవి బి ఆర్ కె ఫీడర్, 11 కెవి గీత ఫీడర్, 11 కెవి మస్జిద్ ఫీడర్, 11 కెవి అనుశ్రీ ఫీడర్ లైన్లుకువిద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. దీనివలన రాజమహేంద్రవరం నగరంలోని కొత్తపేట, సోమలమ్మ డౌన్, రౌతు తాత కల్యాణ మండపం, చర్చి పేట, రంభ ఊర్వశి థియేటర్, మేదరపేట, సెంట్రల్ వెజిటబుల్ మార్కెట్, నల్లమందు సందు, చర్చి పేట, మెరక వీధి, గంటాలమ్మ గుడి, గొల్లమారమ్మ గుడి, రంభ ఊర్వశి డౌన్, కుమ్మరి వీధి, ఆర్య వైశ్య కల్యాణ మండపం వీధి, శ్యామల రోడ్, సాయి కృష్ణ థియేటర్, డీలక్స్ సెంటర్, టౌన్ హాల్ రోడ్, పాత కాంగ్రెస్ భవన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతా భవన్, సురా బత్తుల వీధి, మంగళవారపు పేటా, ట్రైనింగ్ కాలేజీ , గోదావరి బండ్, మదర్సింగ్ పేట, బైపాస్ రోడ్ వంకాయలవారి వీధి ఏరియా మొదలగు ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, 08:00 నుండి వరకు మధ్యాహ్నం : 12:00 వరకు వరకు 33/11 కేవి సోమలమ్మ సబ్–స్టేషన్ – పరిధి లోని 11కేవీ తిలక్ రోడ్ ఫీడర్కు లైన్ నిర్వహణ పనులు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడును.కావున వి ఎల్ పురం, వి ఎల్ పురం పార్క్ స్ట్రీట్స్, చైతన్య కాలేజ్ స్ట్రీట్, వి ఎల్ పురం పెద్ద వీధి, ఆదర్శ్ హాస్పిటల్ రోడ్, వాసిరెడ్డి రాంబాబు స్ట్రీట్ , చక్రధర్ హాస్పిటల్ ఏరియా ,తిలక్ రోడ్ , జీవీఎస్ అప్పారావు స్ట్రీట్, ఆదిరెడ్డి అప్పారావు స్ట్రీట్, మార్గాని ఎస్టేట్ రోడ్, మోరంపూడి, తిలక్ రోడ్, సత్యనారాయణ పురం, రైతుబజార్ రోడ్, కోనేరుపేట, ఆల్ బ్యాంక్ కాలనీ, శ్రీనగర్, అమ్మ హాస్పిటల్ స్ట్రీట్, మోడల్ కాలనీ, శ్రీలక్ష్మి నగర్, గణేష్ నగర్, సాయి నగర్, బాపూజీ నగర్, గాదలమ్మ నగర్, వెంకటగిరి, హుకుంపేట, హుకుంపేటలో ఎస్సీ పేట, సత్యనారాయణపురం, పోస్టల్ కాలనీ, అన్నమయ్య స్ట్రీట్, తిలక్ రోడ్, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఏరియా, శ్యామల నగర్ మరియు పరిసర ప్ర%శీ%తాలలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడునని మరియు ఉదయం : 08:00 నుండి వరకు మధ్యాహ్నం : 12:00 వరకు 33/11 కేవి మోరంపూడిసబ్–స్టేషన్ – పరిధి లోని అన్ని ఫీడర్లు అనగా మోరంపూడి ఫీడర్కు , 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్కు, 11కేవీ వి ఎల్ పురంఫీడర్కు, 11కేవీ రాండ్సన్ ఫీడర్కు , ఫీడర్ వార్షిక మరమత్తుల నిమ్మితము విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడును.కావున వి ఎల్ పురం, వి ఎల్ పురం పార్క్ స్ట్రీట్స్, చైతన్య కాలేజ్ స్ట్రీట్, వి ఎల్ పురం పెద్ద వీధి, ఆదర్శ్ హాస్పిటల్ రోడ్, వాసిరెడ్డి రాంబాబు స్ట్రీట్ , చక్రధర్ హాస్పిటల్ ఏరియా ,తిలక్ రోడ్ , జివిఎస్ అప్పారావు స్ట్రీట్, ఆదిరెడ్డి అప్పారావు స్ట్రీట్, మార్గాని ఎస్టేట్ రోడ్, మోరంపూడి, తిలక్ రోడ్, సత్యనారాయణ పురం, రైతుబజార్ రోడ్, కోనేరుపేట, ఆల్ బ్యాంక్ కాలనీ, శ్రీనగర్, అమ్మ హాస్పిటల్ స్ట్రీట్, మోడల్ కాలనీ, శ్రీలక్ష్మి నగర్, గణేష్ నగర్, సాయి నగర్, బాపూజీ నగర్, గాదలమ్మ నగర్, వెంకటగిరి, హుకుంపేట, హుకుంపేటలోని ఎస్సీ పేట , సత్యనారాయణపురం, పోస్టల్ కాలనీ, అన్నమయ్య స్ట్రీట్, తిలక్ రోడ్, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఏరియా, శ్యామల నగర్ మరియు పరిసర ప్ర%శీ%తాలలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయబడును.విద్యుత్ వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యమును గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసినదిగా కోరుచున్నాము.

# ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాతా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పరిధిలోని కాకినాడ జిల్లా ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ అధ్యక్షతన జగ్గంపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు సుమారు 43 మంది గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. పౌష్టికాహారం తీసుకుంటే వైద్యుని వద్దకు కూడా వెళ్లాల్సిన అవసరం కూడా ఉండదన్నారు. పిడి ప్రవీణ మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరంలోపు పిల్లలను విధిగా అంగన్వాడి బడులకు పంపాలన్నారు. తద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఇందుకు అనుగుణంగా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. మంచాల హేమాద్రి ప్రసాద్ ఆధ్వర్యంలో సీమంత వేడుకకు దాతలు సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి, చల్లా నాగేశ్వరరావు కళ్యాణ మండపం , జనసేన నాయకులు ముమ్మన దుర్గ, ముమ్మన శివ, ఉప్పలపాటి బుల్లబ్బు, బూసాల వీరభద్రరావు, బత్తుల మరిడియ్య, బూసాల కొండ బాబు, గనిశెట్టి సన్యాసిరావు, కూనిశెట్టి శ్రీను, కూనిశెట్టి చంటిబాబు, తిరువీధుల పరమటయ్య , కర్నాటి వీరబాబు కనకాల రామకృష్ణ, పితాని చిట్టిబాబు, గెడ్డం అచ్చిరాజు, గంధం ముత్యాలు, కందుల అచ్చుత రామయ్య కూటమి నాయకుల సహకారంతో విజయవంతం గా జరిగింది. ఈకార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ భోజన సదుపాయం ముమ్మన శివ, ముమ్మన దుర్గ ఏర్పాటు చేశారు. జడ్పిటిసి ఒమ్మి బిందుమాధవి, ఒమ్మి రఘురాం, ఎస్. సి.పి.సి.ఆర్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో కె.వసంత కుమార్, ఎస్ వి ఎస్ అప్పలరాజు, రేఖా బుల్లిరాజు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, రాజపుడి కూటమి నాయకులు, ఐసిడిఎస్ రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ, జగ్గంపేట ప్రాజెక్టు సూపర్ వైజర్స్, సచివాలయం సిబ్బంది, హెల్త్ స్టాఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తల్లులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధికి రూ.2లక్షలు విరాళం



**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్5:** వరద బాధితల సహాయార్ధం కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం మేడిశెట్టి శేషారావు,మేడిశెట్టి సూర్యనారాయణ బ్రదర్స్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు పిలుపు మేరకు సీఎం సహాయనిధికి వారిద్దరూ రెండు లక్షల రూపాయల చెక్ ను స్వయంగా విజయవాడలో చంద్రబాబునాయుడు కు అందజేశారు.ఈసందర్భంగా మేడిశెట్టి శేషారావు పెన్‌పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ మేము చేసిన సాయం ఏమూలకు రాదు ,అయినా మావంతు సాయంగా బాధితులకు సాయపడాలన్న సంకల్పంతో ముందుకు రావడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితుల కోసం పడుతున్న కష్టాన్ని చూసాం,మేముకూడ బాధితులకు సాయపడాలన్న ఉద్దేశంతో స్వయంగా సీఎం ని కలవడం జరిగిందన్నారు.అలాగే రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలమేరకు మేము ముందుకు రావడం జరిగిందని,ఆయనతోపాటు మేము వరద బాధుతల పరిస్థితులన కళ్లారా చూసామన్నారు.

# జేఎన్టీయూకే లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** జేఎన్టీయూకే లో గురువారం సాయంత్రం సెనేట్ హాల్ నందు డా . సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ డెవిన్టియుకె యుండె టీచింగ్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ఛార్జి ఉపకులపతి ప్రొ . కెవి.ఎస్.జి. మురళీకృష్ణ విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ . కె.వి. రమణ , ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ , ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు , యుసికె ఇన్ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ . జివిఎస్ఆర్ . దీక్షితులు , వైస్ ప్రిన్సిపాల్ ( అడ్మిని స్ట్రేషన్ ) , ఎం.స్వరూపారాణిలు వేదికనలంకరించారు. చీఫ్ ఇంజనీర్ ,జెఎన్టియుకె యుఐడె టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొ.వి.శ్రీనివాసులు కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిథులకు స్వాగతం పలకగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జ్ ఉపకులపతి ప్రొ . కెవి.ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు వైవిధ్యభరితంగా శోధిస్తే విద్యార్థి పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తారన్నారు.విద్యార్థులు ముఖ్యంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను కూడా గురువులుగా భావించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు.తరగతి గది అనేది ఒక ప్రసూతి గది అని , ఆ గదిలోనే విద్యార్థులు జ్ఞానాన్ని సముపార్జిస్తారన్నారు ప్రతీ ఒక్కరి జీవితంలో విజ్ఞానపు వెలుగులను ప్రకాశింపజేసేది గురువులు మాత్రమేనన్నారు .అధ్యాపకులు ఎల్లప్పుడు నైతిక విలువలను పాటిస్తూ సమాజ ఉన్నతికి తోడ్పడాలన్నారు . అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటే మంచి వ్యక్తిత్వం అలవడుతుందన్నారు .రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు . అధ్యాపకులు కలిసికట్టుగా ఉంటూ విద్యార్థులను ఉన్నతంగా తీరిదిద్దాలన్నారు . ఇన్ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ – ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం వంటిదన్నారు.డా . సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలోనే అత్యుత్తమ పురస్కారమైన నోబెల్ అవార్డుకు 27 సార్లు నామినేట్ అయ్యారన్నారు.అనంతరం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడ ( యుసింకె ) మండి ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన ప్రొ.డి. కోటేశ్వరరావు ( సివిల్ ఇంజినీరింగ్ ) , ప్రొ.కె.రవీంద్ర ( ఈఈఈ ) , ప్రొ.ఎ. స్వర్ణకుమారి ( మెకానికల్ ఇంజినీరింగ్ ) , డా.కె. రాజశేఖర్ ( ఈసిస్ఈ ) , ప్రొ.ఎ.ఎస్.ఎన్.చక్రవర్తి ( సిఎస్ఈ ) , ప్రొ.జివిఎస్ఆర్ . దీక్షితులు , రిటైర్డ్ ప్రొఫెసర్ల ప్రొ.జి.అబ్బయ్య , ప్రొ.జెవిఆర్ . మూర్తిలు అతిధుల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు .ముందుగా యుసిఇకె సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలులో ఓఎసి సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావు అధ్యక్షతన గురుపూర్ణోత్స వేడుకలను నిర్వహించగా ఇంఛార్జి ఉపకులపతి ప్రొ.కెవి.ఎస్.మురళీకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేసి డా . సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమాలలో డైరెక్టర్లు , స్పెషల్ ఆఫీసర్లు , విభాగాధిపతులు,అధ్యాపకులు , బోధనేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా..? అవగాహన కార్యక్రమం



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ ఆదేశాల మేరకు చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా? అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చేంజెస్ కమ్యూనిటీ హెల్త్ అవేర్నెస్, నేచరల్ గ్రీన్ ఎన్విరాన్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని మాట్లాడుతూ హెచ్. ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు,హెచ్. ఐ.వి,ఎయిడ్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,సుఖ వ్యాధుల వ్యాప్తి గురించి వివరించడం జరిగింది. గ్రామాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా 1097 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా అవగాహన కల్పిస్తారు. పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికిప్రచారం చేస్తారు.గ్రూపు మీటింగులు పెట్టి హెచ్ ఐ వి గురించి చర్చిస్తారు.హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులతో మాట్లాడించి వారు ఎలా ఆరోగ్యం గా జీవిస్తున్నారో తెలియజేశారు. హెచ్ ఐవి బాధితుల పట్ల వివక్ష కనబర్చకుండా వ్యవహరిస్తే వారు కృంగిపోకుండా సంతోషంగా బతకవచ్చనే విషయాన్ని తెలియజేసారు.సచివాలయాల ద్వారా డ్వాక్రా సంఘసభ్యులు, వారి స్నేహితులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. వారి మిత్రులలో,ఎవరైనా నడవడిక వేరుగా ఉంటే వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ జరిగేలా చూస్తారు. హెచ్ ఐ వి, ఎయిడ్స్ (ప్రివెన్షన్,కంట్రోల్) యాక్టు –2017 సక్రమంగా అమలయ్యేలా వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి సర్పవరం జంక్షన్ శ్రీ దుర్గ మినీ గూడ్స్ ఆటో యూనియన్ ఓనర్స్ ,డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్నెడి వెంకట రమణ మాజీ ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాస్ సలహాదారుడు పాలపర్తి రాము, చేంజెస్ సిబ్బంది అకౌంటెంట్ సూరడా శివ ,అవుట్ రీచ్ వర్కర్స్ సరోజ,సుశీల,రాము, వీర లక్ష్మి నాగదుర్గ, గాయత్రి ,పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలి

**–జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5 :** ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తోవులేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది వరద నీటితో ఉప్పొంగుతున్న నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలను, లోతట్టు ప్రాంతాలను డ్రోన్ల సహాయంతో పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా విపత్కర సమయం ఎదురైతే వెంటనే డయల్ 112 కి గాని, సంబంధిత పోలీస్ స్టేషన్కు గాని జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ కి గాని ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం పొందాలని తెలిపారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని సేవలు ఉత్తమం



**వి.రామోజీరావుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేత**

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ –5:** సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని సేవలు ఉత్తమమని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి అన్నారు. ఏలూరులో గురువారం కైకలూరు మండలం గోనెపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విశ్వనాథుని రామోజీరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేపల్లి విద్యా లోకానికి ఆదర్శప్రాయుడని, అధ్యాపక వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని, ప్రతీ గురువు బాధ్యతతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం అవార్డు గ్రహీత రామోజీరావు మాట్లాడుతూ అంకితభావం నీ భక్తులతో ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించడం సంతోషాన్నిచ్చింది అన్నారు. ప్రభుత్వం ఉత్తమ సేవలను అందించే ఉపాధ్యాయులను దించి అవార్డులతో సత్కరించడం శు భ పరిణామం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంతకంటే ఆనందం మరొకటి ఉండదు అన్నారు. మీ పురస్కారంతో ఉపాధ్యాయ వృత్తిలో తన బాధ్యతను మరింత పెంచిందని స్పష్టం చేశారు. ఈ పురస్కారం అందజేసిన ఉన్నత అధికారులకు, పురస్కారం ఎంపికైన సందర్భంలో అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. స్థానిక గ్రామ పెద్దలకు, ముఖ్యంగా తోటి ఉపాధ్యాయులకు, నా కుటుంబ సభ్యులకు పేరుపేరు చొప్పున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

# వరద సహాయక చర్యల్లో కమిషనర్ భావన

**విజయవాడ నగరపాలక సంస్థ 63వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ గా విధుల నిర్వహణ**



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 5:** భారీ వర్షాల నేపథ్యంలో అతలాకుతలంగా మారిన విజయవాడలో వరద సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసిన విషయం అందరికీ తెలిసిందే. గత నాలుగు రోజులుగా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ సహాయక చర్యలో తలమునకలైంది. వరద సహాయక చర్యలను పర్యవేక్షించే బాధ్యతను కొందరు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. దీనిలో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 63వ డివిజన్ కు స్పెషల్ ఆఫీసర్గా నియమించారు. గత మూడు రోజులుగా కమిషనర్ వరద బాధితుల సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడంతోపాటు, వారికి అవసరమైన ఆహార పంపిణీ వంటి సహాయక చర్యలను కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు. బాధితులకు అవసరమైన సాయం చేయడంతో పాటు, ముంపు నీటి నివారణ, పారిశుధ్య పనులను దగ్గరుండి పరిశీలిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది







● తాహసిల్దార్ శ్రీనివాసరావు

**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:**అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తాహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను గౌరవిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు తాహసిల్దార్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో బాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణ అధ్యాపక బృందాన్ని తాసిల్దార్ శ్రీనివాసరావు, ఏ ఎస్ ఐ రజాక్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అలాగే కొత్తాడ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంఈఓ 2 మల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అలాగే మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# విద్యార్థులకు ఉపాధ్యాయులు క్వాలిటీ విద్యను అందించాలి








● ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 5 :** ఏజెన్సీలోని ఉపాధ్యాయులు( గురువులు) ఒకటో తరగతి దశ నుండి విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం 2024 సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ వారు ముందుగా ఉపాధ్యాయ వృత్తిని చాలా కష్టపడి ఎంచుకోవడం జరిగింది అదేవిధంగా మన భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై మంచి పునాదులు వేయాలని ఆయన అన్నారు. ప్రపంచంలోని ఎన్ని టెక్నాలజీలు వచ్చిన ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విద్యార్థులకు ఒక రోల్ మోడల్ గా తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి సంవత్సరం టీచర్స్ డే నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. సిఆర్టి లందరినీ రెవిన్యూవల్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. డీఎస్సీ కి గిరిజన అభ్యర్థులు ఎంపికయ్యే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు తయారవ్వాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి త్వరలో ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు మంచి విద్య అందించే విధంగా బాటలు వేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విద్యార్థులకు క్వాలిటీ విద్యా అందించిన ప్రతి ఉపాధ్యాయుడు ఇటువంటి ఉత్సవం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికకు పోటీపడి విద్యను అందించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ప్రతి విద్యార్థి బాగా చదివే విధంగా ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థిని పరిశీలించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ఏడు మండలాల్లోని ఒక్కొక్క మండలానికి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు చొప్పున మొత్తం 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రతి విద్యార్థికి క్వాలిటీ విద్య అందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ విధంగా చదువుతున్నది ప్రతిరోజు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అదేవిధంగా విద్యార్థులు స్కూలుకు మానకుండా ప్రతిరోజు స్కూల్ కి వచ్చే విధంగా మంచి మాటలతో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని ఆయన అన్నారు. అనంతరం ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు సాలువాలు కప్పి మెమొంటోళు ,, సర్టిఫికెట్లు ప్రాజెక్ట్ అధికారి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, పి. బాలు దొర, తాతబ్బాయి, టి. మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎం వి వి సత్యనారాయణ, సూరారెడ్డి, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, ఉత్తమ ఉపాధ్యాయులు బి. సాయిబాబా, టి. బొజ్జయ్య ,శ్రీరాములు,పి. బాలురెడ్డి,డి. శాంతి మతి,యన్ యస్. ప్రకాష్,కె. రామారావు, బి. చంద్రకళ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ వరద బాధితులకు సహాయం అవసరం: కలెక్టర్ నాగరాణి





ఐసిడిఎస్ రూ.1.20 లక్షలు , జిల్లా ఖజానా శాఖ రూ.42,500/- చెక్కులు అందజేత

**పోడూరు పెన్ పవర్ సెప్టెంబర్ -5:** విజయవాడ వరద బాధితులకు సహాయం ఎంతో అవసరమని, వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రభుత్వ శాఖల సాయం అభినందనీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్ ఛాంబర్లో గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూ.1.20 లక్షలు, జిల్లా ఖజానా శాఖ రూ.42,500/- లు చెక్కులను ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వ శాఖలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. సమయస్ఫూర్తితో స్పందిస్తూ స్వచ్ఛందంగా నగదు, చెక్కులను అందించడం ద్వారా దాతలు సమకూర్చిన సాయాన్ని ఇప్పటికే జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆహార పొట్లాలు, తాగునీరు, స్నాక్స్, ఫ్రూట్స్, తదితరాలు పంపడం జరుగుచున్నదన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఎంత సహాయం చేసినా తక్కువేనని అన్నారు. .జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా ఖజానా అధికారి ఆడారి గణేష్ మాట్లాడుతూ జిల్లాలోని మా శాఖల పరిధిలో అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా వరద సహాయానికి ముందుకు రావడం, ఆ నగదును చెక్కులుగా అందజేయడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదన్నారు. ఆపద సమయంలో ఆదుకోవాలనే దృక్పథం అందరిలో కలగాలని ఈ సందర్భంగా తెలిపారు. చెక్కులు అందజేసిన సందర్భంలో ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, ఆకివీడు, భీమవరం, మొగల్తూరు, పాలకొల్లు, పెనుమంట్ర, తాడేపల్లిగూడెం, తణుకు సిడిపిఓలు వి.వాణి విజయరత్నం, పీకేవీ లక్ష్మీకాంతం, బి.ఊర్మిళ, సిహెచ్ ఇందిర, ఏ.కృష్ణకుమారి, టి.సరస్వతి, ఎంబీఎస్ ప్రమోద కుమారి, జిల్లా నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, జిల్లా ఖజానా శాఖ ఏటీవో అబ్దుల్ హకీమ్, ఎస్టివోలు ఏవి శివాజీ, పి.హరిబాబు, సి.సి జి.చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు 5 వేల బస్తాల బియ్యం తరలింపు





**పోడూరు, పెన్ పవర్ సెప్టెంబర్ -5:** విజయవాడ వరద బాధితులకు పోడూరు, పాలకొల్లు మండలాల నుంచి 5 వేల (25 కేజీల) బస్తాలు(25 టన్నుల) బియ్యం బాధితులకు అందజేసేందుకు తరలించినట్లు పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు పాలకొల్లు, పోడూరు మండలాలకు సంబంధించిన రైస్ మిల్లర్లు 25 కేజీలు చొప్పున 5000 బస్తాలను ఐదు లారీలలో పంపామన్నారు. నరసాపురం ఆర్డీవో అంబరిష్ మట్టపర్రు, అడవిపాలెం ఎస్ డబ్ల్యూసీ గోదాముల నుండి ఐదు లారీలలో పంపించామన్నారు. ఒక లారీకి ఇద్దరు విఆర్వోలు చొప్పున వెంట వెళ్లేలా ఏర్పాటులు చేశామన్నారు. ఈ బియ్యం ప్యాకింగ్ చేసి విజయవాడ పంపుటకు పాలకొల్లు తహసిల్దార్ పై దుర్గా కిషోర్, పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఆర్ఐ తెలిపారు. పవర్ సరఫరాల శాఖ డిటీ ఐవివి సత్యనారాయణ, డిటి డి.రాజేష్, పోడూరు, పాలకొల్లు విఆర్వోలు పాల్గొన్నారు.

## పి ఎం జన్ మాన్ సద్వినియోగం చేసుకోండి ఎంపిడిఓ కృష్ణమోహన్

**అల్లవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 05**



మండలంలోని బెండ మూరు లంక గ్రామంలో గురువారం సాయంత్రం ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా షెడ్యూల్డ్ తెగలు లో అత్యంత వెనుకబడిన చెంచుల అభివృద్ధికి గల అవకాశాలు వివరించడం జరిగింది సర్పంచ్ బర్రె సీతా రత్నం అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని 17 చెంచు కుటుంబాలకు ఈ పథకం ద్వారా పక్కా గృహాలు, వాటర్ ట్యాప్స్, మరుగు దొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్, వారి ప్రాంతానికి సీసీ రోడ్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు

ఈ వర్గం వారు కుల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో పడుతున్న ఇబ్బందులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తానని తహసీల్దార్ వి వి ఎల్ నరసింహ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ,పల్లి జేమ్స్ రాజు ,స్థానిక నాయకులు యాళ్ల భాస్కర వెంకట తమ్మయ్య,శ్యామల రావు , గుర్రం శ్రీనివాసరావు ,ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ , తహసీల్దార్ వి వి ఎల్ నరసరావు తదితరులు పాల్గొన్నారు...